
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY




20 రాజన్న సిరిసిల్ల
శనివారం | 5-8-2017

రాలని చినుకులు

వానమ్మా.. రావమ్మా అంటూ ఎదురుచూపులు మొదలయ్యాయి. వర్షాకాలం ప్రారంభం జూన్‌లో సంవృద్ధిగా కురిసిన వర్షాలు తీరా నాట్లు వేసే సమయానికి ముఖం చాటేశాయి. ఖరీఫ్ సాగును ప్రశ్నార్థకం చేశాయి. ఆశగా సాగుకు సిద్ధమైన రైతులకు అడియాశలను మిగిల్చాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వర్షాభావ పరిస్థితులతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. గత ఖరీఫ్ కంటే 18వేల హెక్టార్లలో రైతులు పంటలను పెంచారు. రుణాలు రాకపోయినా అప్పుసప్పో చేసి సాగుకు సిద్ధమయ్యారు. కానీ ఇప్పుడు వర్షం కోసం దిక్కులు చూస్తున్నారు. గత సంవత్సరం ఖరీఫ్‌లో 70,311 హెక్టార్లలో సాగు చేశారు. ఈసారి వర్షభావంతో 66,567 హెక్టార్లలో మాత్రమే వివిధ పంటలు సాగు చేయడం గమనార్హం. ఆగస్టులో వర్షాలు లేకుంటే పంటలపై ఆశలు వదులుకొని అప్పుల పాలవ్వాల్సిందేనన్న ఆందోళన రైతుల్లో నెలకొంది.

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల



ఇల్లంతకుంటలో వర్షాభావంతో నెర్రెలు బారిన పొలం

- జిల్లాలో వర్షాభావం
- ఆగస్టుపైనే ఆశలు
- జులైలో 48 శాతం పడిపోయిన వర్షపాతం
- 82వేల 782 సాగు అంచనాలో.. 66 వేల 567 హెక్టార్లలో పంటలు
- జిల్లాలో రైతుల అయోమయం....

10,11



వేములవాడలో బాధితులను పరామర్శిస్తున్న టీడీపీ నేతలు

పంద్రాగస్టు డెడ్‌లైన

- బాధితులను ఆదుకోకపోతే... నేరెళ్లను ముట్టడిస్తాం
- ఇసుక బినామీలంతా కేసీఆర్ బంధువులే..
- నిజం కాకపోతే 48 గంటల్లో కేసులు పెట్టండని సవాల్
- ప్రాణం లేని లారీలకు ఉన్న విలువ పేద ప్రాణాల మీద లేదా..?
- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు.. దెబ్బలు తిన్నవారికి రూ. 5 లక్షలు ఇవ్వాలి
- టీడీపీ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి
- నేరెళ్ల, వేములవాడలో బాధిత కుటుంబాలను పరామర్శించిన టీడీపీ బృందం

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల 8



నేరెళ్లలో బాధిత కుటుంబాలను పరామర్శించడానికి వెళ్తున్న టీడీపీ నేతలు



మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

టెట్ ఫలితాలు విడుదల

- పేపర్-1లో జిల్లా ప్రథమ స్థానం
- పేపర్-2లో 9వ స్థానం

◆ ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల 20

ఎన్ని అడ్డంకులు ఎదురైనా

వైద్య కళాశాల సాధిస్తా..

- ఐదొందల పడకలున్న కరీంనగర్‌కు కాలేజీ ఇవ్వరా..?
- మంత్రి ఈటల మగాడు అయితే కాగితాలు బయట పెట్టాలి
- పోలీసు బెదిరింపులతో దీక్షను అడ్డుకోలేరు..
- మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

◆ వేములవాడ 20



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్



వరలక్ష్మీ వ్రతం చేస్తున్న మహిళ

వరలక్ష్మీ.. నమోస్తుతే..

- వైభవంగా వ్రతాలు
- మహాలక్ష్మి అమ్మవారికి షోడషోపచార పూజ
- వేములవాడలో దర్శనం కోసం బారులు తీరిన మహిళలు

◆ వేములవాడ 20

ఎస్పీపై ఫిర్యాదు..

- చిత్రహింసలకు గురిచేసి, కులం పేరిట దూషించారు
- డీఎస్పీని ఆశ్రయించిన నేరెళ్ల బాధితుడి తండ్రి

◆ వేములవాడ 9

నేరం ఎవరిది..?

- ఎల్లారెడ్డిపేటలో యువకుడి అరెస్టు.. రిమాండ్‌లో మృతి
- పోలీసుల తీరు చర్చనీయాంశం

3

గల్ఫ్ బాధితులకు అండగా ' గల్ఫ్ సెల్ '

● బీ రాజేశ్వర్‌రావు,
గల్ఫ్ సెల్ జిల్లా ఇన్‌ఛార్జి, రాజన్న సిరిసిల్ల



ఇంటర్వ్యూ

సిరిసిల్ల రూరల్ : జిల్లాలో గల్ఫ్ బాధితులకు న్యాయం చేసేందుకు పోలీ స్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గల్ఫ్ సెల్‌ను ఏర్పాటు చేశామని జిల్లా గల్ఫ్‌సెల్ ఇన్‌ఛార్జి బీ రాజేశ్వర్‌రావు తెలిపారు. "జిల్లా ఏర్పడిన తర్వాత 27 గల్ఫ్ కేసులు నమోదు చేసి 77 మంది గల్ఫ్ ఏజెంట్లను బైండోవర్ చేయడంతో పాటు ఐదుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశాం. గల్ఫ్ సెల్‌కు వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్క రిస్తున్నాం. ఇటీవల దుబా య్ నుంచి ఓ బాధితుడు ఫోన్ చేసి ఏజెంట్ వల్ల మోసపోయి కష్టాలను అనుభవిస్తున్నట్లు తెలిపితను ఉండే ప్రాంతంతో పాటు వీడియోలు ఏజెంట్ అడ్రస్ పంపించాడు. దీంతో ఏజెం ట్లను రప్పించి దుబాయ్‌లో ఉన్న బాధితునికి న్యాయం చేయా లని ఆదేశించాం. జిల్లాతో పాటు గల్ఫ్‌లో ఏజెంట్ల చేతులో మోసపోయి కష్టాలుఅనుభవిస్తున్నవారు 9440795887కు ఫోన్ చేయడంతో పాటు వాట్సాప్‌కు మెస్సేజ్‌లు పంపిస్తే న్యాయం చేస్తాం" అని రాజేశ్వర్‌రావు ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : మోసాలపైఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

అధికారి : రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల్ఫ్ మోసాలను గుర్తించి, ఏజెంట్ల చేతుల్లో మోసపోయిన వారి వివరాలు సేకరించి, ఏజెంట్ల వారీగా కేసులు నమోదు చేశాం. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 27 గల్ఫ్ కేసులు నమోదు చేయడంతో పాటు 77 మంది గల్ఫ్ ఏజెంట్లను బైండోవర్ చేయడమే కాకుండా నకిలీ వీసాలు తయారు చేస్తున్న ఐదుగురిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేశాం.

ఆంధ్రజ్యోతి : బాధితులకు ఏవిధంగా న్యాయం జరుగుతోంది..?

అధికారి : గల్ఫ్ కేసులను గుర్తించిన ఎస్పీ విశ్వజిత్ కంపాటి గల్ఫ్ బాధితులకు న్యాయంచేయాలని ఆదేశాలతో సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో గల్ఫ్ సెల్ ఏర్పాటు చేశాం. ఈ జిల్లాతో పాటు గల్ఫ్‌కు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోయిన వారికి కూడా న్యాయం చేస్తుంది. ఇటీవల దుబాయ్ దేశానికి వెళ్లి ఏజెంట్ చేతిలో మోసపోయి పనులు లేక అవస్థలు పడుతున్న ఓ వ్యక్తి గల్ఫ్ సెల్‌కు సమాచారం ఇవ్వడంతో పాటు వాట్సాప్ వీడియోలు, ఏజెంట్ అడ్రస్ పంపించడంతో ఏజెంట్‌ను రప్పించి కౌన్సెలింగ్ చేశాం. దుబాయ్‌లోని బాధితుడికి న్యాయం చేయాలని ఆదేశించాం.

ఆంధ్రజ్యోతి : ఎటువంటి సేవలు అందిస్తున్నారు...?

అధికారి : జీవనోపాధి కోసం లక్షల రూపాయలు ఏజెంట్లకు ఇచ్చి మోసపోయిన బాధితులు పోలీస్ స్టేషన్‌లలో గానీ గల్ఫ్ సెల్‌లో గానీ ఫిర్యాదులు చేయమంటున్నాం. గల్ఫ్ ఏజెంట్‌లను రప్పించి వారు అందించే వీసాలపై ఎంక్వైరీ చేయడంతో పాటు గల్ఫ్‌లో ఉన్న కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి పంపిన వీసా ఒరిజినలా, నకిలీదా అని గుర్తిస్తున్నాం. ఇప్పటి వరకు 30 మంది బాధితులు గల్ఫ్ వెళ్లేందుకు ఏజెంట్లను సంప్రదించడంతో పాటు వారు ఇచ్చిన వీసాలను మాకు ఇవ్వడంతో పరిశీలించాం. అందులో నకిలీ వీసాలను గుర్తించి ఏజెంట్లపై కేసులు కూడా నమోదు చేశాం.

దీపం సిలిండర్లు ఇలా పొందవచ్చు...



సిరిసిల్ల రూరల్ : ఇంటింటా గ్యాస్ పొయ్యి ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం 'దీపం' పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో కనెక్షన్లను ఇకనుంచి లబ్ధిదారులు సులభంగా పొందవచ్చు. దీపం పథకం కింద లబ్ధిదారుల ఎంపిక గతంతో కష్టంగా ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం నిబంధనలను సడలించడంతో సులభంగా మారిపోయింది. గతంలో గ్రామాల్లో గ్రామసభలు పెట్టి మండల పరిషత్ అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేసేవారు. ఈ ఎంపికలో అవకతవకలు జరగడాన్ని గుర్తించిన ప్రభుత్వం లబ్ధిదారులు నేరుగా దరఖాస్తు చేసుకునే విధంగా దీపం పథకం కోసం కొన్ని మార్పులు చేసింది. రెవెన్యూ, పౌర సరఫరాలశాఖలకు అనుసంధానం చేసింది. దీపం పథకానికి అర్హులైన గ్రామీణ ప్రాంత ప్రజలు ఆధారాలతో రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలి. పట్టణ ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది.

మీకోసం



లబ్ధిదారులు అందించాల్సినవి..

దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్ పొందాల్సిన ప్రజలు సమీపంలో ఉన్న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోగాని, మున్సిపల్ ఆఫీసులోగానీ.., గ్యాస్ ఏజెన్సీ దగ్గర కానీ దరఖాస్తులను ఉచితంగా పొందవచ్చు.. పూర్తి చేసిన దరఖాస్తులను ఆధార్‌కార్డు , రేషన్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లతో జతచేసి మండల తహశీల్దార్ కు గానీ, మున్సిపల్ కార్యాలయంలో కానీ దరఖాస్తులను అందజేయాలి. ఇలా వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు సర్వేలు చేపట్టి అర్హులకు దీపం పథకాన్ని వర్తింప చేస్తారు. ఆ తర్వాత అధికారులే ఆన్‌లైన్‌లో నమోదు చేసి మంజూరు చేసి అందిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.



అదనంగా సిలిండర్ కావాలంటే 1400

దీపం పథకం కింద సిలిండర్ పొందిన లబ్ధిదారులు అదనంగా సిలిండర్ కావాలంటే మరో పథకంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం రూ.1400 కడితే దీపం లబ్ధిదారులకు అదనంగా మరో సిలిండర్‌ను పొందవచ్చు. సింగిల్ సిలెండర్‌తో ఈ పథకం కావాలనుకునే వారు రూ.2 వేలు కడితే ఒక సిలిండర్ తో పాటు గ్యాస్ స్టవ్‌తో పాటు దాని అనుబంధ సామానును అధికారులు అందజేస్తారు.



దరఖాస్తులు చేసుకోవచ్చు

- సీ పద్మ, జిల్లా పౌరసరఫరాల అధికారి

దీపం పథకం కోసం అర్హులైన లబ్ధిదారులు రెవెన్యూ, మున్సిపల్ కార్యాల యాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తులు చేసుకోవాలి. సర్వే చేసి వెంటనే అర్హులు గా ప్రకటించి సిలెండర్లను అందిస్తాం. గతంలోకంటే ఈసారి సిలెండర్ల మంజూరును పెంచాం. మంజూరైన లబ్ధిదారుడు రూ.2 వేలు చెల్లిస్తే నిండు సిలెండర్‌తోపాటు సామగ్రిని అందజేస్తాం.

కొండగట్టు ఆలయ సమాచారం

కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో పూజల వివరాలు మల్యాల:

1) ఉదయం 4 గంటలకు సుప్రభాతం
2) ఉదయం 4 గంటల నుంచి 5గంటల 30 నిమిషముల వరకు ఆరాధన
3) ఉదయం 5.30 నిమిషముల నుంచి 6 వరకు బాల బోగ నివేదన, హారతి అనుసంధానం.
4)ఉదయం 6 నుంచి సాయంత్రం 4 వరకు ధర్మదర్శనం.
5)ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్జిత సేవలు, నిత్యహారతులు, అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు.
6)మధ్యాహ్నం 12గంటల నుంచి 12గంటల 30 నిమిషముల వరకు మహానివేదన, రాజబోగం.
7) మధ్యాహ్నం 12గంటల 30 నిమిషముల నుంచి ఒంటిగంట 30 నిమిముల వరకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ.
8) మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషముల నుంచి సాయంత్రం



4గంటల 30 నిమిషముల వరకు అష్టోత్తర శతనామార్చన, ధర్మధర్శనం.
9)సాయంత్రం 4గంటల 30 నుండి 6గంటల వరకు స్వామి వారి ఆరాధన, నివేదన అనుసందానం.
10) సాయంత్రం 6నుంచి రాత్రి 8గంటల వరకు ధర్మదర్శనం, కుంకుమార్చన.
11) రాత్రి 8గంటల 30 నిమిషములకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ, కవట బందనం, ఆలయం మూసివేత.

రాష్ట్రస్థాయి పోస్టుల భర్తీతో స్థానికులకు నష్టం

● దుమాల రాంనాథ్‌రెడ్డి, టీటీఎఫ్ సిరిసిల్ల మండల అధ్యక్షుడు

సిరిసిల్ల టౌన్ :ఉద్యోగ వ్యవస్థలో ప్రస్తుతం ఉన్న మూడంచెల విధానానికి బదులుగా రాష్ట్ర, జిల్లాస్థాయిలో రెండంచెల విధానమే అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో వివిధ శాఖాధిపతుల అభిప్రాయాలు సేకరించాలి. రాష్ట్రస్థాయి పోస్టుల భర్తీ విషయంతో దీనివల్ల స్థానికులు నష్టపోయే ప్రమాదం ఉంది. జోనల్ వ్యవస్థను రద్దు చేయాలని తీసుకున్న నిర్ణయంపై తెలంగాణ ప్రభుత్వం మరింత లోతుగా అధ్యయనం చేయాలి. రాష్ట్రపతి ఉత్తర్వులతో ముడిపడి ఉన్న అంశం కావడంతో కేంద్రానికి డ్రాఫ్ట్‌ను పంపించే ముందు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి. రాష్ట్రస్థాయి ఉద్యోగుల భర్తీకి లోకల్ రిజర్వేషన్ ఉండకపోవడంతో మొత్తం ఓపెన్ కోటాగానే పరిగణిస్తారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు జోనల్‌స్థాయిని తొలగించి ఉద్యోగులకు జిల్లా, రాష్ట్రస్థాయి కేడరీ పోస్టులుగా పునర్ వ్యవస్థీకరించే పని పెట్టుకుంది. రాష్ట్రంలో రెండే కేడర్‌లు ఉండడంతో కీలకమైన పోస్టులకు లోకల్ రిజర్వేషన్ వర్తించకుండా పోతోంది. తెలంగాణలోని నిరుద్యోగులకు అన్యాయం జరుగకుండా మార్గదర్శకాలు పొందుపరిచిన తర్వాతే జోనల్ వ్యవస్థపై తదుపరి చర్యలు తీసుకోవాలి.



ఉద్యోగి వాయిస్

ప్రజల నమ్మకంతో అధికారంలోకి వచ్చాం

● శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు 10న పునరుజ్జీవం పనులు ● టెస్కాబ్ రాష్ట్ర చైర్మన్ కొండూరి రవీందర్‌రావు



సిరిసిల్లలో మాట్లాడుతున్న కొండూరి రవీందర్‌రావు

సిరిసిల్ల టౌన్ : ప్రజా బలంతో, నమ్మకంతో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఎవరు ఎన్ని ఆటంకాలు సృష్టించినా రాష్ట్రంలోని ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తి చేస్తుందని టెస్కాబ్ రాష్ట్ర చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. శుక్రవారం సిరిసిల్ల టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రవీందర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా చేయడానికి నాటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ పోచంపాడ్ (శ్రీరాంసాగర్) ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి ఆరు దశాబ్దాలైనా ఇంకా అనుకున్న లక్ష్యం నెరవేరలేదని అన్నారు. రాష్ట్రంలో నీరు ఏ ప్రాంతంలో ఎటువంటి అవసరముందో గమనించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాధాన్యతను ఇస్తూ శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పునరుజ్జీవనం చేసే దిశగా ఆనాటి లక్ష్యాన్ని నెరవేర్చడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రాజెక్టు తలాపున రాజన్న సిరిసిల్ల జిల్లా ఉందని జిల్లాలోని ప్రతి ఎకరానికి టీఆర్ఎస్ ప్రభుత్వం నీరు అందించాలని కృతనిశ్చయంతో పని చేస్తోందని అన్నారు. గోదావరి పరిహార ప్రాంతం ద్వారా వరదకాలువ ఎల్లంపల్లి నీటి ద్వారా నియోజకవర్గానికి మిడ్‌మానేరు, మల్కపేట ద్వారా నీరు అందించనున్నారని అన్నారు. రైతంగానికి, వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ నీటి ప్రాధాన్యతను గుర్తించి పని చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వంకు మనం బాసటగా ఉండాలని అన్నారు. వర్షం కోసం రైతులు ఎదురు చూస్తున్నారని వేసిన పంటలు ఉంటాయా పోతాయా అన్నా భయం ఆందోళనలతో బిక్కుబిక్కున బతుకుదెరువు సాగిస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితులు మళ్లీ తెలంగాణలో ఉండకూడదని ఆలోచనతో ప్రభుత్వం పనిచేస్తుందని చాలా మంది ఎన్ని మాటలు మాట్లాడిన 2018 జూన్ తర్వాత నేటి పరిస్థితులు ఉండవని అన్నారు. ప్రాజెక్టు పనులు జరుగకుండా 196 కేసులు వేశారని మనుగడ కోల్పోతున్న ఇతర పార్టీలు భయంతో కేసులు పెడుతున్నాయని ఆరోపించారు. ఎన్ని ఆటంకాలు పాటిస్తున్న పద్ధతి, ప్రణాళికలతో ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి పనులతో ముందుకు సాగుతున్నారని అన్నారు. 2018 వరకు ప్రాజెక్టు పూర్తి చేసి సిరిసిల్ల ప్రాంతంలోని 270 చెర్లకు జలకళ కల్పించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వాళ్ల అవసరాలను తీర్చే విధంగా దీర్ఘకాళిక ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. ఈనెల 10న నిజామాబాద్ జిల్లాలోని పోచంపాడ్ ప్రాజెక్టు పునర్జీవ పనులను ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రారంభించనున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని రైతాంగాన్ని సభకు తరలివెళ్లాలని ఇక్కడి నాయకత్వానికి మంత్రి కేటీఆర్ సూచనలు చేయడం జరిగిందని నియోజకవర్గంలోని మండలాలు, సిరిసిల్ల పట్టణంలోని దాదాపు 10 వేల మంది రైతాంగం, పార్టీ కార్యకర్తలు తరలివెళ్లాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, సెస్ చైర్మన్ దోర్నాల లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డిపేట జడ్పీటీసీ తోట ఆగయ్య, గ్రంథాలయ జిల్లా చైర్మన్ ఆకునూరి శంకరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ తవుటు కనకయ్య, కౌన్సిలర్లు రాగుల జగన్, రాపెల్లి లక్ష్మినారాయణ, గౌడ రాజు, సెస్ మాజీ చైర్మన్ చిక్కాల రామారావు, గడ్డం నర్సయ్య, నాయకులు అగ్గిరాములు, పూర్మాణి లింగారెడ్డి, గుడ్ల శంకరయ్య, కల్లూరి రాజు, రాపెల్లి దేవదాస్, కొండ శ్రీను, నారాయణలు పాల్గొన్నారు.

టూరిస్ట్ పార్టీలు సిరిసిల్ల ప్రత్యేకతను చెడగొడుతున్నాయి..

● జడ్పీటీసీ తోట ఆగయ్య

సిరిసిల్ల నియోజకవర్గం అభివృద్ధిని చూసి ఓరువలేని టూరిస్ట్ పార్టీలు సిరిసిల్ల ప్రాంత ప్రత్యేకతను చెడగొడుతున్నాయని ఎల్లారెడ్డిపేట జడ్పీటీసీ తోట ఆగయ్య నిప్పులు చెరిగాడు. శుక్రవారం సిరిసిల్ల టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ సిరిసిల్లలో ప్రతిపక్ష పార్టీలు ఒక అనుచిత వాతవరణాన్ని ఉత్పందం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజలను పక్కదారిన పట్టిస్తున్నాయని, వారి కుట్రల్లో భాగస్వాములై సిరిసిల్లను కల్లోలిత ప్రాంతంగా చేయవద్దని కోరారు.

మాఫియాల చేతుల్లో తెలంగాణ రాష్ట్రం

● నేరెళ్ల దోషులను శిక్షించాలి

● మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : నీళ్లు, నిధులు, నియామకాలు, నినాదంతో తెలంగాణ ఉద్యమం నడిచిందని... తెలంగాణ ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పార్టీ వనరులను తరలించుకపోవడానికి మాఫియాలను తయారు చేసిందని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ అధికార ప్రతినిధి జగన్ విమర్శించారు. శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామీణ ప్రజలకు జీవధాతువులైన గుట్టలు, ఇసుకను తరలించే అతిపెద్ద మాఫియాను ముఖ్యమంత్రి తనయుడు కేటీఆర్ నడుపుతున్నాడని ప్రధానంగా ఉత్తర తెలంగాణలోని కరీంనగర్, వరంగల్‌లో ఉన్న గుట్టలను గోదావరిలో ఉన్న ఇసుకను తవ్వి తరలించి వేల కోట్ల వ్యాపారాలు చేస్తున్నారని అన్నారు. కొందరూ ఎమ్మెల్యే, వారి కుటుంబ సభ్యులు ఈ వ్యాపారాలను నడుపుతున్నారని వీరందరికీ మాఫీయా నాయకుడు కేటీఆర్ అని పేర్కొన్నారు. మాఫియాను అడ్డుకోవడానికి ప్రయత్నం చేసిన సంఘాల నాయకత్వంలో ప్రజలను బెదిరింపులకు గురి చేయడం, యాక్సిడెంట్ చేసి హత్యలు చేయడం మొదలు కేసులు పెట్టి జైల్లలో బంధించడం లాంటివి చర్యలకు కేటీఆర్ ఆదేశాలతోనే పోలీస్ అధికారులు పూనుకుంటున్నారని అన్నారు. వనరుల తరలింపును అడ్డుకొని పోరాటం చేస్తున్న నేరెళ్ల ప్రజలపై పోలీసులు అక్రమ కేసులు పెట్టి తీవ్రమైన చిత్రహింసలకు గురి చేసి జైలు పాలు చేశారని అన్నారు. ఇసుక, గ్రానైట్‌ను తరలించే క్రమంలో తమ దారికి ఎవరూ అడ్డురాకుండా ఉండడానికి స్థానిక రాజకీయ నాయకులు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కరీంనగర్, వరంగల్ జిల్లాల నుంచి వందలాది గుట్టలను తవ్వి తీసి చైనా లాంటి దేశాలకు గ్రానైట్ రూపంలో సరఫరా చేస్తున్నారని అన్నారు. ప్రజా వ్యతిరేక పాలన సాగించే వారందిరికీ చరిత్రలో ఏ గుణాపాఠం జరిగిందో కేసీఆర్, కేటీఆర్‌లు గుర్తు చేసుకోవాలని అన్నారు. నేరెళ్ల గ్రామ ప్రజలు వారి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు చేస్తున్న పోరాటానికి పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని అన్నారు. పోలీసుల చేతులో చిత్రహింసలకు గురైన వారికి సానుభూతిని ప్రకటిస్తూనే మరింత ధైర్యంగా పోరాటం చేయాలని వనరులను పరిరక్షించుకోవడానికి ఉద్యమంలో తెలంగాణ ప్రజలందరికీ నేరెళ్ల పోరాటం ఆదర్శంగా ఉండాలని కోరారు. ప్రజాస్వామిక వాదులందరూ ప్రజల మీద ప్రభుత్వం ఇంత పాశవికంగా దాడి చేస్తుంటే మౌనంగా ఉండడం నేరమవుతుందని మధ్య తరగతి బుద్ధి జీవులు, ప్రజలు పోరాడుతున్నప్పుడు మీ సంపూర్ణ మద్దతు ప్రకటించాల్సిన అవసరం ఉందని అన్నారు. కేటీఆర్ మొదలుకొని దోషులందరికీ శిక్ష పడే వరకు అండగా ఉంటుందని అన్నారు.

భూమి రికార్డుల లెక్క పక్కాగా ఉండాలి

జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : జిల్లాలో కొనసాగుతున్న భూ రికార్డుల ప్యూరిఫికేషన్ లెక్కలు పక్కాగా ఉండాలని భూ సమస్యలకు చరమగీతం పాడాలని జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో భూ రికార్డుల ప్యూరిఫికేషన్ ప్రగతిపై సమీక్షించారు. గ్రామాన్ని యూనిట్‌గా చేసుకోని చేపడుతున్న భూ రికార్డులను పూర్తిగా పరిశీలించాలని తహసీల్దార్‌లకు సూచించారు. భూ రికార్డులను తనిఖీ చేసి తప్పులు ఉంటే సరిచేసే ఆస్కారం ఉంటే విచారించి సరిచేయాలని అన్నారు. మొదట డెస్క్ వెరిఫికేషన్‌ను తహసీల్దార్‌లు చేపట్టాలని అన్నారు. తరువాత రెండవ పక్రియగా ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించి సవరణలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ యాస్మిన్‌భాషా, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్‌లు పాల్గొన్నారు.

● బట్టల చెరువు నిర్మాణానికి భూమి ఇవ్వడానికి రైతులు అంగీకారం

మిడ్‌మానేరు నుంచి ఎగువ మానేరు ప్రాజెక్ట్ వరకు ఎత్తిపోతల పథకం ద్వారా స్టోరేజి కోసం నిర్మించే బట్టల చెరువు నిర్మాణానికి అవసరమయ్యే 7 ఎకరాల 29 గుంటల భూమిని ఇవ్వడానికి రైతులు అంగీకారం తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కృష్ణభాస్కర్, జాయింట్ కలెక్టర్ యాస్మిన్‌భాషా, డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్ సమక్షంలో రైతులతో చర్చలు జరిగాయి. ఎకరానికి రూ 4 లక్షల 80వేలకు భూమి ఇవ్వడానికి అంగీకారం తెలిపారు. భూమి ఇవ్వడానికి అంగీకరించిన రైతులను కలెక్టర్ అభినందించారు.

నేరం ఎవరిది..?

● ఎల్లారెడ్డిపేటలో అరెస్టు.. జైలు రిమాండ్‌లో మృతి

● పోలీసుల తీరు చర్చనీయాంశం



వెంకటేశ్ అరెస్టు చూపిస్తున్న ఎల్లారెడ్డిపేట పోలీసులు (ఫైల్)

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : నేరెళ్ల ఘటనతో పోలీసుల తీరుపై తీవ్ర చర్చ జరుగుతుండగా దొంగతనాల్లో గత నెలలో ఎల్లారెడ్డిపేట పోలీసులు వివిధ చోరీ సంఘటనలో కడమంచి వెంకటేశ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. జూలైలో మంత్రి కేటీఆర్ పర్యటనకు వచ్చిన సందర్భంలో ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గోదాముల ప్రారంభోత్సవాల సందర్భంగా దొంగతనాలు చోటు చేసుకున్నాయి. అప్పుడే ప్రజలు అనుమానితులను పట్టుకొని పోలసులకు అప్పగించారు. పోలీసులు విచారించి దాదాపు వారం రోజుల తర్వాత జూలై 13న అరెస్టు చేసినట్లు రిమాండ్‌కు పంపారు. కరీంనగర్ మండలం బావుపేటకు చెందిన వెంకటేశ్ ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట మండలాల్లో ద్వి చక్రవాహనాలతో పాటు దేవాలయాల చోరీలకు పాల్పడ్డాడని పోలీసులు పేర్కొన్నారు. అరెస్టు సందర్భంగా ఫ్యాషన్ ప్రో, గ్లామర్ ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు చూపించారు. గొల్లపల్లిలోని పెద్దమ్మ దేవాలయం, గంభీరావుపేటలోని రామాలయంలో దొంగతనాలు చేసినట్లు పేర్కొన్నారు. ఇక్కడి వరకు బాగానే ఉన్న వెంకటేశ్‌ను రిమాండ్ చేయగా కరీంనగర్ జైలుకు పంపించగా రిమాండ్ ఖైదీగా ఉన్న కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. జైలు అధికారులు జ్వరం రావడంతో కరీంనగర్ ఆసుపత్రిలో చేర్పించామని చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. వెంకటేశ్ భార్య రేణుక మాత్రం వెంకటేశ్‌ను చేయని నేరానికి బంగారం చోరి చేశావని ఒప్పుకోమంటూ ఎల్లారెడ్డిపేట పోలీసులు చితికబాధడంతోనే చనిపోయాడని ఆరోపించడం చర్చనీయాంశంగా మారింది. ఒక వైపు జిల్లా పోలీసుల తీరుపై రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. అన్ని పార్టీల నాయకులు సిరిసిల్లకు వచ్చి తీవ్రంగా ధ్వజమెత్తుతున్న క్రమంలో ఎల్లారెడ్డిపేట పోలీసుల వల్లనే తన భర్త చనిపోయాడని రేణుక ఆరోపణలు కలకలం రేపాయి.

సీసీ రోడ్డు పనుల్లో జాప్యం: మంత్రి కేటీఆర్‌కు తాడూరు సర్పంచ్ ఫిర్యాదు

తంగళ్లపల్లి : నిధులు మంజూరయినా సీసీ రోడ్ల పనులను ప్రారంభించలేదని సర్పంచ్ గుర్రం వెంకటలక్ష్మి మంత్రి కేటీఆర్‌కు ఫిర్యాదు చేశారు. తంగళ్లపల్లి మండలం తాడూరు గ్రామానికి సీఆర్ఆర్ గ్రాంట్ కింద మంజూరు చేసిన సీసీ రోడ్ల పనులు ఇప్పటి వరకు ప్రారంభించలేదని పేర్కొన్నారు. వీధులన్నీ బురదమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని అన్నారు. వారి కాంట్రాక్ట్‌ను రద్దు చేసి మరొకరి ద్వారా పనులు నిర్వహించాలని, చర్యలు తీసుకోవాలని మంత్రికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

● డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్ ● పతంజలి యోగా సమితి హరిద్వార్ ఆధ్వర్యంలో హరితహారం

సిరిసిల్ల టౌన్ : ప్రతి పౌరుడు పది మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్ అన్నారు. శుక్రవారం హరితహారంలో భాగంగా పతంజలి యోగా సమితి హరిద్వార్ ఆధ్వర్యంలో స్థానిక 19వ వార్డు బీవైనగర్‌లో ఆచార్య బాలకృష్ణ జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం డీఆర్వో మొక్కలను నాటి అమృతవల్లి, కలబంద, తిప్పతీగ, ఉసిరి మొక్కలను వార్డు ప్రజలకు పంపిణీ చేశారు. గత ఏడు సంవత్సరాలుగా వంశ రాజుల కాలనీలో మొక్కలు నాటించడం, వాటిని సంరక్షించిన వారికి బహుతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగా జిల్లా ప్రచారం యెలిగేటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న డీఆర్వో శ్యాంప్రసాద్‌లాల్

గణేష్‌నగర్‌లో హరితహారం...

బీజేవైఎం ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు గణేష్‌నగర్‌లో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వార్డ కౌన్సిలర్ గడ్డం లత, ఎస్ఐ లియాకత్ అలీ, ఏఎస్ఐ రాంచంద్రం, గౌడ్, కానిస్టేబుల్ మల్లన్న, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఎనగంటి నరేష్, ప్రధాన కార్యదర్శి వెల్లి శికుమార్, ఉపాధ్యక్షుడు గెంట్యాల హరీష్, నాయకులు కృష్ణ, అర్జున్, పవన్, భాస్కర్, రాజు, శ్రావణ్‌కుమార్, నవీన్, అజయ్, సంతోష్, రాకేష్, వెంకటేశ్, వెంకటసాయి, రాజశేఖర్లు పాల్గొన్నారు.

నాకు నీవు రక్ష... నీకు హెల్మెట్ రక్ష

● సెలస్టియల్ పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు



రాఖీ కడుతూ హెల్మెట్‌ను అందిస్తున్న విద్యార్థినులు

సిరిసిల్ల టౌన్: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణం సెలస్టియల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థినులు తోటి విద్యార్థులకు రాఖీలు కడుతూ నాకు నీవు రక్ష.. నీకు హెల్మెట్ రక్ష అంటూ వినూత్నంగా రక్షాబంధన్ వేడుకలను చేపట్టారు. అనంతరం హరితహారంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గౌడ రాజు, పాఠశాల కరస్పాండెంట్ బుర్ర రాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రిజర్వాయర్ వద్ద ఆందోళనకు దిగిన కార్మికులు

ఇల్లంతకుంట : మండలంలోని అనంతగిరి సమీపంలోని రిజర్వాయర్ నిర్మాణ పనులు చేస్తున్న కార్మికులు శుక్రవారం ఆందోళనకు దిగారు. అనంతగిరి సమీపంలోని చిన్నకోడూర్ మండలం కొచ్చేగుట్లపల్లి వద్ద ప్రమాదంలో సదాం అన్సారి అనే కార్మికుడు మృతిచెందాడు. దీనితో మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని, యాజమాన్యం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘ నాయకులు చేరుకొని సమస్యను పరిష్కరించడంతో ఆందోళన విరమించారు.

ఎల్లారెడ్డిపేటలో వరలక్ష్మీ వ్రతాలు

ఎల్లారెడ్డిపేట : మండలంలోని పలు అమ్మవారి దేవాలయాల్లో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాచర్లగొల్లపల్లిలోని శ్రీ సంతోషిమాతా దేవాలయం, బాలాత్రిపురసుందరి దేవాలయంలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు. నారాయణపూర్, ఎల్లారెడ్డిపేట గ్రామాల్లోని పలు దేవాలయాల్లో వరలక్ష్మి అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సుహాసినులు మంగళకరమైన వాయినాలు ఒకరికొకరు పంచుకున్నారు.

'హలో బీసీ... చలో ఢిల్లీ' పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీసీ సంఘం నాయకులు

సిరిసిల్ల టౌన్ : సిరిసిల్ల పట్టణ బీసీ భవన్‌లో శుక్రవారం హలో బీసీ... చలో ఢిల్లీ వాల్ పోస్టర్‌ను బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాపెల్లి రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని , బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్‌ను కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 6, 7, 8, 9, తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. బీసీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సామల రాజుగౌడ్, బీసీ విద్యార్థి సంఘం డివిజన్ అధ్యక్షుడు మల్యాల వినయ్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సాయన్న, రామాగౌడ్, సాగర్, రవీందర్, నళనీకాంత్, వెంకటేశం, భానుచందర్, ఆంజనేయులు, సాయి, నర్సగౌడ్, మహేష్, సదానందం తదితరులు పాల్గొన్నారు

హరితహారంపై అవగాహన.. రంగవల్లుల పోటీలు


రాజన్నపేటలో మొక్కలు అందిస్తున్న పున్నం చందర్


ర్యాలీ తీస్తున్న మహిళలు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని మంత్రి కేటీఆర్ దత్తత గ్రామమైన రాజన్నపేట గ్రామంలో హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం హరితహారంపై స్వయం సహాయక మహిళలకు రంగుల పోటీలను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న హరితహారంపై ప్రముఖ సైకాలజిస్ట్ పున్నంచందర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి పరిరక్షించే బాధ్యతను మహిళలు తీసుకోవాలని కోరారు. మొక్కల పెంపకం వల్ల కలిగే లాభాల గురించి తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కల సంరక్షణ కీలకమైందని అన్నారు. రంగవల్లుల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులతో పాటు మొక్కలను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లయ్య, ఎంపీటీసీ శ్రీనివాస్, జిల్లా హరిత కోఆర్డినేటర్ ఆనందర్‌కుమార్ , మహేందర్, మౌనిక, సంతోషి, పద్మ, స్వామిలు పాల్గొన్నారు.

బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు

ఇల్లంతకుంట : మండలంలోని అనంతగిరి గ్రామ సమీపంలోని అలయంలో జరుగుతున్న బాల్యవివాహాన్ని శుక్రవారం అధికారులు అడ్డుకున్నారు. గంభీరావుపేట మండలం కోళ్ళమద్దికి చెందిన యువకుడితో తంగళ్లపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన మైనర్ బాలకను ఇచ్చి వివాహం చేయడానికి ఏర్పాట్లు చేశారు. బాల్యవివాహం జరుగుతోందని తెలుసుకున్న ఎస్ఐ లక్ష్మారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇందిరలు తమ సిబ్బందిని పంపి వివాహాన్ని అడ్డుకున్నారు. మైనర్ల వివాహం జరిపించినట్లయితే పురోహితులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రెడ్డి జాగృతి అధ్యక్షుడిగా చంద్రశేఖర్‌రెడ్డి

ఇల్లంతకుంట : మండల రెడ్డి జాగృతి సంఘం అధ్యక్షుడిగా వంతడుపుల గ్రామానికి చెందిన నారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని నియమిస్తున్నట్లు రాష్ట్ర ప్రధానకార్యదర్శి మధుసూదన్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలైన రెడ్డిలను ఆదుకోవడానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

ఆమరణ నిరహార దీక్ష పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గంభీరావుపేట : కరీంనగర్‌లో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేపట్టే ఆమరణ నిరహార దీక్ష పోస్టర్‌ను గంభీరావుపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని పొన్నం ప్రబాకర్ నిరహార దీక్ష చేపట్టాడని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎగదండి స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామితో పాటు నాయకులు గుడికాడి బాలయ్య, కొత్తపల్లి శ్రీనివాస్, నాగయ్య, జంగం రాజులు, బాలరాజ్, మరాటీ భూదయ్య, ఎడబోయిన రాజు, అల్లెపు రమేష్, ఎడబోయిన ప్రభాకర్, యెల్ల బాబురావు, గంద్యాడపు శంకర్, ఎగదండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'స్వలాభం కోసం మంత్రిపై దుష్ప్రచారం తగదు'


మాట్లాడుతున్న సంతోష్‌రావు

ముస్తాబాద్ : కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయ స్వలాభం కోసం మంత్రి కేటీఆర్‌పై దుష్ప్రచారం తగదని , వాస్తవాలు మాట్లడండి తప్ప అర్థం లేని విమర్శలకు పాల్పడితే ఖబడ్దార్ అంటూ టీఆర్ఎస్‌వై రాష్ట్ర నాయకుడు రాచమడుగు సంతోష్ రావు పేర్కొన్నారు. ముస్తాబాద్‌లో శుక్రవారం సంతోష్‌రావు మాట్లాడుతూ నేరేళ్ల ఘటన బాధాకరమని పేర్కొన్నారు. దురదృష్టవశాత్తు గన్నెవానిపల్లెలో శంకరయ్య మరణించడం విచారకరమని పేర్కొన్నారు. శంకరయ్య కోసం నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మెరుగైన వైద్య చికిత్స కోసం మంత్రి కేటీఆర్ మాట్లాడారని అయినా పరిస్థితి విషమించి చనిపోయారన్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక రీచ్‌ల వద్ద లోడింగ్‌కు ఆన్‌లైన్‌లో టెండర్ వేసుకొవచ్చని దానిలో ఎవరైనా భాగస్వాములు కావొచ్చని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ నాయకులు మంత్రి బంధువులు అంటూ పనికి రాని విమర్శలకు పాల్పడటం సరికాదన్నారు. వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. అభివృద్ధిని జీర్ణించుకోలేకనే రాష్ట్ర స్థాయి నుండి కింది నాయకుల వరకు పచ్చి అబద్ధాలను అల్లుతూ ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారన్నారు. ప్రజలు ఇదంతా గమిస్తున్నారన్నారు. 60 ఏళ్ల పాలనలో లేని అభివృద్ధి మూడేళ్లలో చేసి చూపించామని, పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చామన్నారు. దేశానికే ఆదర్శంగా నిలుస్తుంటే కాంగ్రెస్ నాయకులు గగ్గోలు పెట్టడంపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీఆఆర్ఎస్ నాయకులు గుర్రాల రమేశ్‌రెడ్డి, దబ్బెడ రాజు, తాళ్ల రాజు, మహేందర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సూరమ్మ జాతర

రుద్రంగి : మండల కేంద్రంలోని అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో సూరమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. రుద్రంగి శివారులోని బుగ్గ వద్ద సూరమ్మ ఆలయానికి ఊరేగింపుగా వెళ్లి నైవేద్యం సమర్పించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

వేములవాడ : వేములవాడ పట్టణంలోని 19వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగరపంచాయతీ చైర్ పర్సన్ నామాల ఉమ లక్ష్మీరాజం శుక్రవారం భూమిపూజ చేశారు. కోరుట్ల బస్టాండ్ ప్రాంతంలో ఎల్ఆర్ఎస్ నిధులు రూ. 6.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ తూం మధు, పలువురు కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి..'



టేకు మొక్కలను పంపిణీ చేస్తున్న ఎల్లయ్య

కోనరావుపేట : హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని వైస్ ఎంపీపీ కచ్చకాయల ఎల్లయ్య అన్నారు. కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో శుక్రవారం రైతులకు టేకు, స్టంప్స్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములుకావాలన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ఆ మొక్కలు సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నీరటి సంజీవ్, ఉప్పుల గంగయ్య, మధుసూదన్, జ్యోతి, విజయ్, దేవయ్య పాల్గొన్నారు.

నాగారం గ్రామం డిజిటల్ వైపు అడుగులు

కోనరావుపేట : నాగారం గ్రామాన్ని డిజిటల్ గ్రామంగా తీర్చి దిద్దేందుకు ఎస్‌బీఐ బ్యాంకు ద్వారా కృషి చేస్తున్నామని బ్యాంకు మేనేజర్ వెంకట్రాజం అన్నారు. కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో శుక్రవారం నాలుగు మహిళా సంఘాల గ్రూపులకు రూ. 20లక్షలు రుణాన్ని మంజూరు చేశారు. ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్‌రావు ప్రోత్సాహంతో నాగారం గ్రామాన్ని డిజిటల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు దత్తత తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాడి జ్యోతి, బీజేపీ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

'పత్తిలో రసంపీల్చే పురుగులతో జాగ్రత్తగా ఉండాలి'

వేములవాడ టౌన్ : పత్తి సాగు చేసిన రైతులు రసంపీల్చే పురుగులతో జాగ్రత్తగా ఉండాలని వేములవాడ ఏడీఏ ప్రదీప్ అన్నారు. మండలంలోని ఆరెపెల్లిలో రైతులు సాగుచేసిన పత్తి పంటను శుక్రవారం ఏవో బండ సంతోష్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఏడీఏ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పత్తికి రసం పీల్చే పురుగులు పంటను ఆశిస్తున్నయన్నారు. రైతులు ముందు జాగ్రత్తగా వేపనూనేను, ఫిప్రోనిల్‌ను కలిపి పిచికారి చేస్తే రసంపీల్చు పురుగులను నివారించవచ్చుఅన్నారు. ఆయన వెంట సర్పంచ్ చిలువేరి మల్లేశం, మాజీ సర్పంచ్ ఇటీక్యాల శ్రీనివాస్ ఉన్నారు.

డిటెన్షన్ విధానంతో డ్రాపౌట్‌లు పెరిగే ప్రమాదం

వేములవాడ టౌన్ : ప్రభుత్వ పాఠశాలలో డిటెన్షన్ విధానంతో డ్రాపౌట్‌లు పెరిగే ప్రమాదం ఉందని బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. వేములవాడ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం బీసీ ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 5వ తరగతి, 8వ తరగతులకు డిటెన్షన్ విధానం ప్రవేశపెట్టాడం డ్రాపౌట్‌లు మారే అవకాశం ఉందన్నారు. ఉపాధ్యాయుల పదవీ విరమణ 58 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణహరి, రాంగోపాల్, శ్రీనివాస్, వెంకటరమణ, మమత, పద్మ, రజిత, ఐలయ్య తదితరులు ఉన్నారు.

జాగృత నేత రక్తదానం..



రక్తదానం చేస్తున్న శ్రీనివాస్

వేములవాడ : తెలంగాణ జాగృతి రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు వంగల శ్రీనివాస్ రక్తదానం చేశారు. కరీంనగర్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న తిరుపతి అనే వ్యక్తికి శ్రీనివాస్ రక్తదానం చేసి ఆదుకున్నారు. శ్రీనివాస్‌ను తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు జాడి శ్రీనివాస్, విష్ణు, లికేశ్‌కుమార్, శివ తదితరులు అభినందించారు.

జోరుగా రాఖీల విక్రయాలు..

చందుర్తి : అక్కా, తమ్ముళ్ల, అన్నా, చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్‌కి దుకాణాల్లో రాఖీల విక్రయాలు జోరందుకున్నాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో కిరాణం షాపుల్లో యజమానులు రాఖీలను ప్రత్యేక కౌంటర్లపై ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. రాఖీలు కొనుగోలు చేసేందుకు మహిళలు బారులు తీరుతున్నారు. విదేశాల్లో ఉన్న అన్నదమ్ముళ్లకు రాఖీలను ముందస్తుగా పంపించేందుకు గాను కొనుగోళ్లను చేపట్టి పంపిస్తున్నారు. రాఖీల అమ్మకాలు ఇప్పుడిప్పుడే కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని వ్యాపారులు పేర్కొంటున్నారు.

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం..



తిప్పాపూర్‌లో మహిళల కుంకుమ పూజలు



వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు



బోయినపల్లిలో..

వేములవాడ టౌన్ : వేములవాడ మండలంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని పలు ఆలయాల్లో కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. తిప్పాపూర్ శివారులోని శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయ ఆవరణలోని సంతోషి మాత, మహంకాళి అమ్మావారి ఆలయాల్లో వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ దేవయ్య ఆధ్వర్యంలో చేపట్టిన సామూహిక కుంకుమ పూజల్లో మహిళాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉదయం ఆలయాల్లో అర్చకులు అమ్మావార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళాలు రాగి చెంబులు, కొబ్బరికాయలు, చీర, రయికెలతో అమ్మావారికి ఓడి బియ్యంను సమర్పించారు.

కోనరావుపేట : మండలంలోని సుద్దాల గ్రామంలో వరలక్ష్మి వ్రతాన్ని అర్చకులు మంగళగిరి లక్ష్మయ్య శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో మహిళలు పూలు, పండ్లు, మంగళహారతులతో వ్రతంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వరలక్ష్మి వ్రతం నిర్వహించిన వారికి అష్టైశ్వర్యాలు కలగడమే కాకుండా కుటుంబసభ్యులు బాగుండాలని అర్చకులు మంగళగిరి లక్ష్మయ్య సూచించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చందుర్తి : మండల కేంద్రంతో పాటు మల్యాల, లింగంపేట, బండపల్లి గ్రామాల్లో వరలక్ష్మి వ్రతం వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసంలో పున్నమికి ముందు వచ్చే శుక్రవారం సందర్భంగా చందుర్తిలోని శ్రీమహాలక్ష్మి, మల్యాల, బండపల్లి గ్రామాల్లోని శ్రీవేంకటేశ్వరస్వామి, లింగంపేటలో శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయాల్లో ఉదయం నుండే మహిళలు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పెద్ద ఎత్తున మహిళలు ఓడిబియ్యం అమ్మవారికి సమర్పించి మొక్కులను చెల్లించారు.

బోయినపల్లి : బోయినపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో వరలక్ష్మి వ్రతాలను శుక్రవారం మహిళలు ఎంతో వైభవంగా జరుపుకున్నారు. ప్రత్యేక వంటలను చేసి పిండివంటలు, పండ్లతో వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. వరలక్ష్మి అమ్మవారిని ప్రతిష్ఠింపజేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం మహిళలు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు.

మీకో న్యాయం.. మాకో న్యాయమా..

- ఎన్‌వోసీ ఇవ్వండి ఆమరణ నిరాహార దీక్షను నిలిపివేస్తా
- కాంగ్రెస్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

వేములవాడ టౌన్ : కరీంనగర్‌లోని ఇందిరాచౌక్‌నే తెలంగాణ చౌక్‌ను చేశారని, ఉద్యమంలో మీరు అక్కడా దీక్షలు చేయలేదా.. ఇప్పుడు మమ్మల్ని అక్కడ దీక్షలు చేయొద్దని చెబుతున్నారు.. మీకో న్యాయం, మాకో న్యాయమా అంటు కాంగ్రెస్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ సీఎం కేసీఆర్ తీరును తప్పుబట్టారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారిని దర్శించుకుని తిరిగి కరీంనగర్ వెళ్తుండగా నాంపెల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలను కలుసుకున్నాడు. ఈ సందర్భంగా పొన్నం విలేకర్లతో మాట్లాడుతూ నేడు కరీంనగర్‌లోని మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం ఇందిరాచౌక్‌లో చేపట్టే దీక్ష విజయవంతం కావాలని వేములవాడ, కొండగట్టు ఆలయాలకు వెళ్లి మొక్కుకున్నట్లు తెలిపారు. కిరణకుమార్‌రెడ్డి హయాంలోనే రిజక్ట్ చేసినట్లు కేసీఆర్ పేర్కొన్నారని అది అప్పుడు మరీ మీరు వచ్చిన తరువాతనే కదా కరీంనగర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని నెరవేర్చండి లేద సాయంత్రం వరకు ఎన్‌వోసి ఇవ్వండి, కిరణ్‌కుమార్ రిజక్ట్ చేసిన పత్రం విడుదల చేయండి అమరణ నిరాహార దీక్షన విరమించుకుంటానాని సవాల్ విసిరారు. తెలంగాణ చౌక్‌లో దీక్ష చేస్తే కేసులు పెడుతామని ఇప్పుడు బెదిరిస్తున్నారు. గత పది సంవత్సరాలుగా లేని ఆంక్షాలు ఇప్పుడు ఎందుకువచ్చాయి. అప్పుడు లేని ట్రాపిక్ అంతరాయం ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని విమర్శించారు. తెలంగాణ వస్తే మార్పు వస్తుందని అన్నారు. ఏమి మారిందని నేను అడుగుతున్న దమ్ముంటే మీ టీఆర్ఎస్ నాయకులు చెప్పండి అని ఎద్దేవ చేశారు. టీఆర్ఎస్ నిరంకుశత్వ పాలనను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రం రాజు, పొన్నం సత్యం తదితరులు ఉన్నారు.

గుర్తు తెలియని ఆటో ఢీకొని ఒకరికి తీవ్రగాయాలు..

చందుర్తి : ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని ఆటో ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని మూడపెల్లి గ్రామశివారులో శుక్రవారం రాత్రి గ్రామానికి చెందిన కొమ్ము లచ్చయ్య తన ద్వి చక్రవాహనంపై వేములవాడ నుంచి స్వగ్రామానికి వస్తున్నాడు. మూడపెల్లి శివారులో వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని ఆటో ఢీకొట్టి వెళ్లినట్లు తెలిపాడు. అప్పుడే లింగంపేట నుంచి వస్తున్న సెస్ డైరెక్టర్ అల్లాడి రమేష్ సంఘటనాస్థలానికి చేరుకొని 108కి సమాచారం అందించి లచ్చయ్యను ఆసుపత్రికి తరలించారు.

మృతుని కుటుంబానికి చేయూత

కోనరావుపేట : మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన మృతురాలి కుటుంబానికి మాతశ్రీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మాదాసు లక్ష్మణ్ శుక్రవారం చేయూతనందించారు. గ్రామానికి చెందిన విజయలక్ష్మి మృతి చెందగా పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి తక్షణ సహాయం కింద 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాల్‌కార్ బాలాజి, శ్రీనివాస్, రవి, రమేశ్ తిరుపతి పాల్గొన్నారు.

'24 గంటల కరెంట్ వద్దు 12 గంటలు సరిపోతుంది'

బోయినపల్లి : వ్యవసాయ సాగుకు 24 గంటల విద్యుత్ అవసరం లేదని 12 గంటలు సరిపోతుందని వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చెన్నాడి కమలాకర్‌రావు అన్నారు. బోయినపల్లిలో 24 గంటల విద్యుత్ సరఫరాపై రైతులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో కమలాకర్‌రావుతో పాటు మాజీ జడ్పీటీసీ సభ్యుడు పులి లక్ష్మిపతిగౌడ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ 24 గంటల విద్యుత్ సరఫరాపై భూగర్భ జలాలు అడుగంటుకుపోతాయన్నారు. అనంతరం రైతులు మాట్లాడుతూ పగటి పూట 12 గంటల విద్యుత్ సరఫరా చేస్తే ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిట్టల రమేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంటి శంకర్, మండల బీజేపీ అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వన్నెల రమణారెడ్డి, నాయకులు అంజయ్య, రామస్వామి పాల్గొన్నారు.

గులాబీ గూటికి కమలం కౌన్సిలర్



ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరుతున్న కౌన్సిలర్ గూడూరి సులోచన, బీజేపీ నేత మధు

వేములవాడ : వేములవాడ నగరపంచాయతీ 18వ వార్డు కౌన్సిలర్ గూడూరి సులోచన గులాబీ గూటికి చేరారు. బీజేపీకి చెందిన గూడూరి సులోచన, ఆమెకుమారుడు బీజేపీ ఐటీ విభాగం జిల్లా కన్వీనర్ గూడూ రి మధుతో పాటు పలువురు యువకులు శుక్రవారం ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి మద్దతు ఇచ్చేందుకు టీఆర్ఎస్‌ను బలపరచాలని కోరారు. కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్ పర్సన్ నామాల ఉమ, టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రం మహేశ్, పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు, సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, కట్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలల అతిథి అధ్యాపకుల సంఘం కార్యవర్గం ఎన్నిక

సిరిసిల్ల టౌన్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల అతిథి అధ్యాపకుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శుక్రవారం సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి సమావేశం జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షుడిగా వీ నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎం రవీందర్, ప్రధాన కార్యదర్శిగా ఎం సుధాకర్, కోశాధికారిగా ఏ శ్రీనివాస్‌రెడ్డి, మహిళా కార్యదర్శిగా ఏ కవిత, సంయుక్త కార్యదర్శి, ప్రచార కార్యదర్శిగా జి రాజశేఖర్‌లను ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

నేరెళ్లకు భారీగా చేరిన టీడీపీ శ్రేణులు..

● రేవంత్‌రెడ్డి మాటలకు యువత నుంచి మంచి స్పందన ● రాష్ట్ర నాయకులకు ఘన స్వాగతం



పరామర్శ వద్ద మాట్లాడుతున్న నాయకులు..పాల్గొన్న ప్రజలు

తంగళ్లపల్లి: ఇసుక లారీల భాధిత కుటుంబాలను పరామర్శించడానికి వచ్చిన టీడీపీ రాష్ట్ర నాయకత్వానికి మద్దతుగా టీడీపీ శ్రేణులు నేరెళ్లకు భారీగా చేరుకున్నారు. శుక్రవారం తంగళ్లపల్లి మండలం నేరెళ్లలో ఇసుక లారీలకు బలైన కుటుంబాలను పరామర్శించాడానికి వచ్చిన టిడిపి రాష్ట్ర నాయకులు రేవంత్‌రెడ్డి, ఎల్ రమణ, మోత్కుపెల్లి నర్సింహుల బృందానికి టిడిపి జిల్లా అధ్యక్షులు అన్నమనేని నర్సింగరావులతో పాటు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కాలి నడకన బాదితుల ఇంటికి నాయకులు బయల్దేరగా యువకులు రేవంత్‌రెడ్డితో సెల్ఫీ ఫొటోలు దిగడానికి ఎగబడ్డారు. పార్టీలతో సంబంధం లేకుండా చాలా మంది రేవంత్‌రెడ్డి చూడడానికి ఆయన మాటల తుటాలను వినడానికి రావడం కనిపించింది. ఆద్యంతం ఆయన స్పీచ్ కొనసాగుతుండగా మధ్యలో ఆయన వేసే పంచ్‌లకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. రేవంత్‌రెడ్డి పర్యటన ఖరారు కాగానే చాలా మంది టీడీపీకి సంబంధం లేని యువకులు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఆయనకు యువత ఫాలోయింగ్ ఉందనడానికి ఈ సంఘటనలు నిదర్శనంగా నిలుస్తోంది. పదేళ్ల క్రితం వరకు నేరెళ్ల నియోజక వర్గం టీడీపీకి కంచుకోటగా ఉండగా ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన సుద్దాల దేవయ్యకు మంత్రి పదవి సైతం దక్కింది. చాలా ఏళ్లకు మళ్లీ తిరిగి నేరేళ్లలో టీడీపీ నాయకులు రావడంతో గ్రామంలో పసుపు పచ్చ జెండాలు రెపరెపలాడుతుండడంతో అప్పటి సంఘటనలు గ్రామస్థులు గుర్తు చేసుకోవడం కనిపించింది.

కవులు, కళాకారులను గౌరవించాలి

● జిల్లా విద్యాధికారి రాధాకిషన్
● నాగుల మల్లయ్య పురస్కారాల ప్రదానోత్సవం



అవార్డు గ్రహీతలను సన్మానం

సిరిసిల్ల టౌన్ : దేశ సంస్కృతి, సంప్రదాయాలతో పాటు కవులను, కళాకారులను గౌరవించుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. శుక్రవారం రాత్రి సిరిసిల్ల పట్టణం పత్తిపాక వీధిలోని సిద్ధార్థ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో నాగుల మల్లయ్య 30వ వర్ధంతిని పురస్కరించుకొని పురస్కార ప్రదానోత్సవ సభను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అవార్డు గ్రహీతలను విశ్వరాజ్ మహేష్ (కవి, గాయకుడు), తీగల రాజేశం (ఒగ్గు కళాకారుడు), వడ్డెపల్లి సత్యం (శిల్పి)లను మెమోంటో, శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాధాకిషన్ మాట్లాడుతూ నాగుల మల్లయ్య స్మారక పురస్కారాలను అందించి కవులు, కళాకారులను సన్మానించడం అభినందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాంచందర్‌రావు, పురస్కార కమిటీ ఛైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, కన్వీనర్లు ఎండీ సలీం, నాగుల సంతోష్‌గౌడ్, కౌన్సిలర్లు పత్తిపాక పద్మ, మడుపు శ్రీదేవి, బుర్ర నారాయణగౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, టౌన్‌క్లబ్ మాజీ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, గుడ్ల రవి, మాజీ కౌన్సిలర్లు పత్తిపాక లక్ష్మిరాజం, కవులు, కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

సిరిసిల్ల టౌన్ : తన స్థాయిని మరిచి కమ్యూనిస్టు పార్టీలకు భూస్వామ్య పదజాలంతో వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు దిష్టిబొమ్మను శుక్రవారం టీన్యూస్ ఫోరం ఆధ్వర్యంలో సిరిసిల్ల బీవైనగర్ చైరస్తాలో దహనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేధిక సమన్వయ కర్త పంతం రవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కమ్యూనిస్టు పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజిక సంఘాలపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి మూషం రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షుడు మారుతి, దేవదాస్, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్ఈ కార్యాలయాన్ని ముట్టడించిన డీటీఎఫ్ నాయకులు

సిరిసిల్ల టౌన్ : అవినీతికి పాల్పడిన కరీంనగర్ జిల్లా విద్యాధికారి కందిమల్ల లింగయ్యతో పాటు ఇతర విద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం డీటీఎఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ డీఎస్ఈ కార్యాలయాన్ని ముట్టడించారు. జిల్లాకు చెందిన డీటీఎఫ్ నాయకులు ముట్టడి కార్యక్రమంలో పాల్గొని నిరసనలు వ్యక్తం చేశారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి అవినీతి విద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించి ఆరు నెలలు గడుస్తున్న పాఠశాల విద్యా సంచాలకులు చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని, అవినీతి డీఈవోలను రక్షించే చర్యలకు దోహదపడుతున్నారని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు ఆరోపించారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

ఇల్లంతకుంట : మండల కేంద్రంలోని వాణీనికేతన్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మండలశాఖ అధ్యక్షుడు నాగసముద్రాల సంతోష్ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. చైనా వస్తువులను నిషేదించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నీవునాకురక్ష, నేనునీకు రక్ష-మనందరం దేశానికి రక్ష అనే నినాదాలు చేస్తూ ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మల్లేశం, తిరుపతి, రఘు, అజిథామస్, శోభ, శ్రావణి, రజిత, ఉష, అనిత, సుజీథామస్, అనిత, సమంగళిలతో పాటు ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం

● సీపీఎం జిల్లా కార్యదర్శి పంతం రవి



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రవి

గంభీరావుపేట: నేరెళ్ల బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని సీపీఎం జిల్లా కార్యదర్శి పంతం రవి వెల్లడించారు. గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం సీపీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ నేతలకు ఇసుక లారీలపై ఉన్న ప్రేమ ప్రజలపై చూపడం లేదన్నారు. రాజకీయ భిక్ష పెట్టిన సిరిసిల్ల ప్రాంత ప్రజలకు నెల రోజులుగా జరుగుతున్న అన్యాయంపై మంత్రి స్పందించక పోవడం శోచనీయమన్నారు. నేరెళ్ల ఘటనపై అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఆందోళన చేస్తుంటే న్యాయం చేయాల్సిన మంత్రి అధికారులను వెనుకేసుకరావడం విడ్డూరంగా ఉందన్నారు. నేరెళ్ల బాధితుల పక్షాన ప్రజలంతా ఒక్కటై నడుం బిగించి న్యాయం కోసం ఉద్యమాలు చేస్తుంటే అధికార టీఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తుంటే ప్రజలు ముక్కున వేలుసుకుంటున్నారని పేర్కొన్నారు. నేరెళ్ల బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ ఆందోళన కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు ముద్రకోల అంజనేయులు తదితరులు ఉన్నారు.

రానున్న ఎన్నికల్లో బీజేపీదే విజయం

● బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఎంపల్లి వంశీగౌడ్

ముస్తాబాద్ : తెలంగాణా రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బీజేపీదే విజయమని బీజేవైఎం రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షుడు ఎంపల్లి వంశీగౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం వంశీగౌడ్ విలేకరులతో మాట్లాడారు. యువమోర్చా ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ ప్రవేశపెట్టిన పథకాలను, అభివృద్ధిని తీసుకెళ్లాలన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో శనివారం జిల్లా స్థాయి యువమోర్చా నాయకుల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తాండ్ర రాంగోపాల్, వైస్ ఎంపీపీ చిట్నేని శ్రీనివాస్‌రావు, మల్లారపు సంతోష్‌రెడ్డి, బాద నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులు, చేనేత వస్త్రాల విశిష్టతపై వ్యాసరచన పోటీలు

● ఆగస్టు 7న నిర్వహణ

సిరిసిల్ల టౌన్ : జాతీయ చేనేత దినోత్సవం ఆగస్టు 7న చేనేత కార్మికులు-చేనేత వస్త్రాల విశిష్టతను తెలిపేలా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించనున్నట్లు శుక్రవారం చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు వీ అశోక్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. రాజన్న సిరిసిల్ల చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు సిరిసిల్ల పట్టణం శివనగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు చేనేత కార్మికులు-చనేత వస్త్రముల విశిష్టతపై వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. అదే రోజు వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ వెయ్యి, ద్వితీయ బహుమతి రూ 500, తృతీయ బహుమతి రూ 300 జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం కార్యక్రమం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థులు విషయావగాహన పెంచుకోవాలని అన్నారు.

బీడీ కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి

● కేంద్ర కార్మిక సంక్షేమ శాఖ కమిషనర్ సుబ్రమణ్యం



ముస్తాబాద్‌లో బీడీ కార్మికుల ఆసుపత్రిని సందర్శించిన సుబ్రమణ్యం

ముస్తాబాద్ : బీడీ కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కేంద్ర కార్మిక సంక్షేమ శాఖ కమిషనర్ సుబ్రమణ్యం పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీడీ కార్మిక ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. అలాగే మండలంలో ఇళ్ల కోసం 20 మంది బీడీ కార్మికులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. వారికి ఇళ్ల స్థలాలు ఉన్నాయా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించామన్నారు. కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మికులకు గృహనిర్మాణం కోసం రూ 1.50 లక్షలు అందిస్తుందన్నారు. అలాగే బీడీ కార్మిక పిల్లలకు ఉపకార వేతనాలు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇలాంటి ఆసుపత్రులు 18 ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యం, గృహ నిర్మాణం, ఉపకార వేతనాలు, వినోదం కోసం బీడీ కార్మికులకు ప్రత్యేక నిధులు కెటాయించారన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ భీమేశ్వర్‌రావు, ఏఈ జీపీ గౌడ్, వైద్యాధికారిణి మేఘన తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో రిమాండ్ ఖైదీ మృతి

పోలీసుల చిత్రహింసల వల్లనే మృతి చెందాడని భార్య ఆరోపణ


మృతి చెందిన వెంకటేశ్

కరీంనగర్ క్రైం : కరీంనగర్ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న కడమంచి వెంకటేశ్(25) కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. వెంకటేశ్‌ను సిరిసిల్ల జి ల్లా ఎల్లారెడ్డిపేట పోలీసులు 25 రోజుల కిందటే అదుపులోకి తీసుకుని చిత్రహింసలకు గురి చేశారని, ఆ గాయాలతోనే అనారోగ్యంపాలుకాగా పోలీసులు, ఆసుపత్రి వైద్యులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించటంతోనే వెంకటేశ్ మృతి చెందాడని మృతుడి భార్య రేణుక, కుటుంబ సభ్యులు ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రితో చికిత్స పొందుతున్న సమయంలో మలద్వారం నుంచి రక్తస్రావం అయినా కూడా వైద్యులు పట్టించుకోలేదని ఆరోపించారు. బంగారం చోరీ చేశానని వెంకటేశ్‌ను చేయని నేరాలు ఒప్పుకోమని ఎల్లారెడ్డిపేట పోలీసులు తీవ్రంగా కొట్టారని వెంకటేశ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో తనతో చెప్పాడని అతడి భార్య తెలిపింది. తన భర్తను పోలీసులు చిత్రహింసలకు గురి చేసి పొట్టనపెట్టుకున్నారని వాపోయింది. ఇద్దరు చిన్న పిల్లలు సమ్మక్క(4), జంపన్న (8 నెలలు)లతో తన బతుకును బజారుపాలు చేశారని రోదించటం అందరినీ కలచి వేసింది. ఎల్లారెడ్డిపేట పోలీసులు వెంకటేశ్ అదుపులోకి తీసుకున్న విషయం తెలుసుకుని నాలుగు రోజులు అక్కడి పోలీసు ఠాణా చుట్టూ తిరిగినా వెంకటేశ్ ఆచూకీ తెలిపలేదని చివర కు ఆసుపత్రిపాలు చేసి ప్రాణాలు తీశారని ఆరోపించారు. వెంకటేశ్ మృతి వార్త తెలుసుకున్న అతడిభార్య రేణుక, ఇతర కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని కొద్దిసేపు ఆందోళన చేశారు. వేములవాడలోని బావుపేటకు చెందిన వెంకటేశ్‌ను దొంగతనం కేసులో ఎల్లారెడ్డిపేట పోలీసులు అరెస్టు చేసి జూలై 13న కరీంనగర్ జైలుకు రిమాండ్‌కు తరలించారు. రిమాండ్‌లో ఉన్న వెంకటేశ్‌కు 26న తీవ్ర జ్వరంరాగా జైలు అధికారులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న వెంకటేశ్ గురువారం రాత్రి 9:20 గంటలకు మృతి చెందాడు. మృతుడి కుటుంబం బుడగజంగాలకు చెందినవారు. ఎల్లారెడ్డిపేట ప్రాంతంలో నాలుగు చోరీ కేసుల్లో జూలై 13న రిమాండ్ చేయగా 22న గంభీరావుపేట పోలీసులు పిటివారెంట్‌పై వెంకటేశ్‌ను కోర్టులో హాజరుపరిచారు. వెంకటేశ్ తీవ్ర జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరాడు. వైద్యం అందిస్తుండగానే పరిస్థితి విషమించి మృతి చెందాడని కరీంనగర్ రెండవ ఠాణా సీఐ టి మహేష్‌గౌడ్ తెలిపారు. కరీంనగర్ జడ్జి, ఆర్‌డీఓ సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పంచనామా నిర్వహించిన అనంతరం పోస్టుమార్టం చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ఆటోను డీకొట్టిన టిప్పర్

10మందికి గాయాలు

ఇల్లంతకుంట : అతివేగంగా వచ్చిన టిప్పర్ ఆగి ఉన్న ఆటోను డీకొట్టడంతో అందులో కూర్చున్న 10 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారు. మండలంలోని అనంతగిరి గ్రామానికి చెందిన కునవేని బాలవ్వ, కనుకవ్వ, నీరజ, తీగల భూదవ్వ, మిడిదొడ్డి ఎల్లవ్వ, రెడ్డి లక్ష్మి, నర్సవ్వ అదే గ్రామానికి చెందిన రాయమల్లు ఆటోలో పత్తిలో పనిచేయడానికి వెలుతున్నారు. అనంతగిరి సమీపంలోని కమాన్‌వద్ద ఆటోను ఆపుకున్నారు. ఇసుకను ఖాళీ చేసి వస్తున్న టిప్పర్ ఒక్కసారిగా వచ్చి ఆటోను ఢీకొట్టింది. దీంతో ఇందులో కూర్చున్న వారు ఎగిరి రోడ్డుపై పడ్డారు. వీరిలో భూదవ్వ, రెడ్డి లక్ష్మి, ఎల్లవ్వలకు తీవ్రగాయాలు కావడంతో కరీంనగర్ ఆసుపత్రికి, మిగతావారిని సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. క్షతగాత్రులను మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు ఆయన సూచించారు. గాయపడ్డ వారిని ఆదుకుంటామన్నారు.

ఆగి ఉన్న వ్యాన్‌ను ఢీకొన్న ఇసుక లారీ : వ్యాన్ డ్రైవర్ మృతి


రియాజ్(ఫైల్)

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మండలంలో ఆగి ఉన్న వ్యాన్‌ను ఇసుక లారీ ఢీ కొన్న ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ శుక్రవారం మృతి చెందాడు. మండలంలోని దుబ్బపల్లి వద్ద ఆగి ఉన్న కోళ్ల వ్యానును గురువారం అర్ధరాత్రి ఇసుక లోడ్‌తో కరీంనగర్ వైపు వెళుతున్న ఎపీ 07 యుఏ 1188 నెంబర్‌గల లారీ వ్యానును వెనుక వైపు నుంచి ఢీ కొంది. ఈ ప్రమాదంలో కోళ్ల వ్యాను డ్రైవర్ ఎస్‌కె రియాజ్(43)మృతి చెందాడు. మంచిర్యాల జిల్లా లక్షెటిపేట నుంచి కోళ్ల కోసం సుల్తానాబాద్ మండలంలోని దుబ్బపల్లి శివారులోని ఓ కోళ్లఫారం వద్దకు ఎస్‌కె రియాజ్ కోళ్ల వ్యాన్‌ను నిలుపుకున్నాడు. ఇసుక లారీ అతివేగంతో వచ్చి కోళ్ల వ్యానును వెనుకనుంచి ఢీ కొంది. ఈ ఘనటలో వ్యానులో స్టీరింగ్‌పై కూర్చున్న డ్రైవర్ ఎస్‌కె రియాజ్ గాయాలతో మృతిచెందాడు. మృతుడి భార్య రహేనాబేగం ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని, ఇసుక లారీ డ్రైవర్ నాగర్‌కర్నూల్‌కుచెంది కొండూరి నగేష్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీకొని బాలికకు తీవ్ర గాయాలు

మంథని: స్థానిక గాంధీచౌక్‌లో ద్విచక్రవాహనం ఢీకొని మండలంలోని ఎక్లాపూర్ గ్రామానికి చెందిన నాంపెల్లి సుమంతి అనే బాలికకు శుక్రవారం తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో షాపింగ్ చేయడానికి గాంధీచౌక్‌లో ఆటోలో నుంచి దిగి షాపు వద్దకు వెలుతోంది. ఈ సమయంలో ముజాఫర్ అనే యువకుడు అతివేగంగా ద్విచక్ర వాహనంపై వచ్చి సుమంతిని ఢీకొట్టాడు. ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో సుమంతి కొద్ది దూరం ఎగిరి పడటంతో ఆమె తలకు తీవ్రగాయమైంది. బాలికను హుటా హుటిన స్థానికి ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు.

బీదర్ టు జగిత్యాల.. వయా జన్నారం

● దొంగచాటుగా జగిత్యాలకు గుట్కా సరఫరా ● నలుగురి అరెస్టు, రూ.3.49 లక్షల నగదు స్వాధీనం

● రూ.2 లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్లతో పాటు రెండు వాహనాలు సీజ్


నిందితుల అరెస్టు చూపిస్తున్న ఎస్పీ అనంతశర్మ

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : జగిత్యాలలో గుట్టు చప్పుడు కాకుండా గుట్కా వ్యాపారం సాగుతోంది. కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ నుంచి జగిత్యాలకు రహస్యంగా గుట్కా చేరవేస్తున్నారు. వారానికి రూ.50 లక్షలు విలువ చేసే గుట్కా జగిత్యాలకు సరఫరా అవుతోంది. చాలా కాలంగా ఈ వ్యవహారం సాగుతుండగా, జిల్లా ఎస్పీ అనంత శర్మకు వచ్చిన పక్కా సమాచారం మేరకు గురువారం అర్ధరాత్రి దాడులు చేసి, నలుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.3.49 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే రూ.2 లక్షలు విలువ చేసే గుట్కా ప్యాకెట్లను పట్టుకోవడంతో పాటు సరఫరా చేస్తున్న రెండు వాహనాలను సీజ్ చేశారు. ఎస్పీ శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల అరెస్టును చూపి వివరాలు వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రంలోని బీదర్‌కు చెందిన ఓ ముఠా రెండు, మూడు జిల్లాలకు గుట్కా సరఫరా చేస్తోంది. మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు ఈ ముఠా చాలా కాలంగా బీదర్ నుంచి మంచిర్యాల జిల్లా జన్నారంకు పెద్ద ఎత్తున గుట్కాను తరలిస్తున్నారు. అక్కడి నుంచి నిత్యం జగిత్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వారానికి రూ.50 లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్లను తరలిస్తున్నారు. దీనిపై ఎస్పీకి సమాచారం రావడంతో నిఘా పెట్టారు. గురువారం జగిత్యాల జిల్లాలోని బీర్‌పూర్ మండలం చిన్న కొల్వాయికి రెండు వాహనాల్లో గుట్కా వస్తుందనే సమాచారంతో ఎస్పీ పోలీసులను అప్రమత్తం చేశారు.

పోలీసులు చిన్న కొల్వాయికి చేరుకుని గుట్కా తరలిస్తున్న ఓ వాహనాన్ని పట్టుకున్నారు. వ్యాన్ డ్రైవర్ బానయ్యను అదుపులోకి తీసుకున్నారు. పెగడపల్లిలో ఎస్సై తనిఖీలు చేయగా, పెగడపల్లిలోని వెలకంటి శ్రీధర్ ఇంట్లో గుట్కా దించినట్లు సమాచారం రావడంతో అక్కడ తనిఖీ చేసి పెద్ద ఎత్తున గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆయనతో పాటు గుట్కా వివిధ గ్రామాలకు సరఫరా చేస్తున్న గాజుల ఆంజనేయులును అదుపులోకి తీసుకున్నారు. గ్రామ శివారులో ఉన్న షిఫ్ట్ డిజైర్ వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు బోర్లకుంట రాజ వెంకటయ్యను అదుపులోకి తీసుకున్నారు. జన్నారం నుంచి జగిత్యాల జిల్లాకు చేరవేస్తున్న జన్నారం మండలం పొన్కల్ గ్రా మానికి చెందిన బోరుకాని బానయ్య(32), మునిమడుగుకు చెందిన బోర్లకుంట రాజవెంకటయ్య(33)లను అరెస్టు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. వీరి వద్ద నుంచి రూ.3 లక్షల 49 వేల 900 నగదును, రూ.2 లక్షలు విలువ చేసే గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని, ఏపీ 09 సీజీ 7853 నెంబర్ గల షిఫ్ట్ కారు, ఏపీ 15 బీబీ 5875 నెంబర్ గల ఓమిని వ్యాన్‌ను సీజ్ చేశామన్నారు. అలాగే గ్రామాలకు గుట్కా ప్యాకెట్లను చేరవేస్తున్న పెగడపల్లి మండలం మద్దులపల్లెకు చెందిన వెలకంటి శ్రీధర్(36), అయిత్‌పల్లి గ్రామానికి చెందిన గాజుల ఆంజనేయులు(45)లను అరెస్టు చేశారు.

ఈ సమావేశంలో టౌన్ సీఐ ప్రకాశ్, సారంగాపూర్ ఎస్సై రణధీర్ పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభ ప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.

మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛన్, మూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్ మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఉత్తర తెలంగాణకు జీవనాడిగా వరదకాలువ

● పౌరసరఫరాలు, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్

కరీంనగర్ అర్బన్: ఉత్తర తెలంగాణకు జీవనాడిగా వరదకాలువ నిలుస్తుందని పౌర సరఫరాలు, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఆర్అండ్బీ అతిథిగృహంలో శుక్రవారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జడ్పీచైర్ పర్సన్ తుల ఉమ, మేయర్ రవీందర్‌సింగ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. వరదకాలువ ద్వారా ఖమ్మం, వరంగల్, నల్లగొండ, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల్లో భూములు సస్యశ్యామలమవుతాయన్నారు. మహారాష్ట్రలో ప్రాజెక్టుల నిర్మాణం, ఎత్తిపోతల పథకాలతో ఎస్సారెస్పీకి చుక్కనీరు రావడంలేదని తెలిపారు. ఆగస్టులో కూడా నీరు వచ్చే పరిస్థితి కనపడడంలేదన్నారు. ఇంతటి భయానక కరువులో కూడా ప్రాణహిత నది ద్వారా 225 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని, మేడిగడ్డ వద్ద రోజుకు 4 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుల రీడిజైన్‌తో నీటి లభ్యత ఉన్న మేడిగడ్డ-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తున్నామని చెప్పారు. 2018 జూలై వరకు ఈ ప్రాజెక్టులు పూర్తి చేసి గోదావరి నీటిని వరదకాలువ ద్వారా మల్లన్నసాగర్‌కు ఎత్తిపోతల పథకం ద్వారా తరలిస్తామన్నారు. దీనికోసం రోజుకు 24 గంటలు పనిచేస్తున్నారని తెలిపారు.

● రివర్స్ పంపింగ్‌తో ఎస్సారెస్పీకి జలకళ..

వరదకాలువ ద్వారా మూడు చోట్ల రిజర్వాయర్లు నిర్మించి రివర్స్ పంపింగ్‌తో ఎస్సారెస్పీని నింపడానికి సీఎం కేసీఆర్ డిజైన్ చేశారని తెలిపారు. ఇప్పటికే అనుమతులు ఇచ్చారని ఈ నెల 10న పోచంపాడులో రైతులతో భారీ సభను ఏర్పాటు చేశామన్నారు. ఈ సభకు ఎస్సారెస్పీ ఆయకట్టు రైతులు భారీ సంఖ్యలో తరలిరావాలని మంత్రి పిలుపునిచ్చారు. సీఎం హాజరయ్యే ఈ సభ విజయవంతం చేయడానికి జిల్లాల వారిగా కమిటీలు వేసి ఇన్‌చార్జ్‌లను నియమించామన్నారు. ప్రస్తుతం మిడ్‌మానేర్ ప్రాజెక్టులో 10 టీఎంసీల నీరు నిల్వ సామర్థ్యాన్ని తీసుకువచ్చామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీ, ఎస్సీ ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించడానికి 504 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి ఒక్కో విద్యార్థిపై 1.05 లక్షలు ఖర్చు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. మానేరు నదిపై రాకపోకలకు ప్రజల ఇబ్బందులను తొలగించటానికి కొయ్యూర్. సనుగులలో రెండు వంతెనలు నిర్మించామన్నారు. మూడేళ్లలో వోదురువల్లి, మంథని నియోజకవర్గంలో మరో రోండు బ్రిడ్జిలను 150 కోట్లతో నిర్మించామని తెలిపారు. 100 కోట్లతో షాభాష్‌పల్లి వద్ద 4 లైన్ బ్రిడ్జిని నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి దశలో ఆర్టీసీ బస్టాండ్‌లను 15 కోట్లతో అభివృద్ధిపరుస్తున్నామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్

● కనుమరుగవుతుందనే దీక్షలు..

రాజకీయంగా కాగ్రెస్ కనుమరుగవుతుందనే భయంతోనే మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ నిరాహార దీక్ష చేసేందుకు సిద్ధమయ్యారని ఈటల విమర్శించారు. తెలంగాణ సాధించిన తర్వాత కేసీఆర్ ప్రతి పాత జిల్లాకేంద్రంలో ఒక వైద్య కళాశాల, ఆసుపత్రి ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని నిర్ణయించారని తెలిపారు. మొదటి దశలో మహబూబ్‌నగర్, రెండో దశలో మెదక్ జిల్లా సిద్దిపేటలో వైద్యకళాశాలలు మంజూరు చేశారన్నారు. 2013లో కరీంనగర్‌లో వైద్యకళాశాల కావాలని కోరగా ఎంసీఐ బృందం పరిశీలించి ఇప్పటికే రెండు ప్రైవేట్ వైద్య కళాశాలలున్నాయని, ఒక్కో కళాశాలకు వెయ్యి పడకల ఆసుపత్రి అవసరం ఉండగా రెండువేల పడకల ఆసుపత్రికి ఇక్కడ వయోబిలిటీ లేదని నివేదిక ఇచ్చారని చెప్పారు. దాంతో అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి వైద్య కళాశాల ప్రతిపాదనను తిరస్కరించారని మంత్రి తెలిపారు. ఆ సమయంలోనే ధర్నా, ఆందోళన చేయాల్సిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు దీక్షలకు దిగడం సమంజసం కాదన్నారు. కరీంనగర్ పాత ఆసుపత్రి స్థలంలోనే కొత్తగా సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తామని, ఇప్పటికే దానికి బడ్జెట్‌లో ప్రతిపాదనలు పెట్టామని తెలిపారు.

● ఇన్‌చార్జ్‌ల నియామకం..

ఈ నెల 10న పోచంపాడులో నిర్వహించనున్న సీఎం సభ నిర్వహణ కమిటీలకు ఇన్‌చార్జ్‌లను నియమించామని తెలిపారు. నిజామాబాద్‌కు ప్రశాంత్‌రెడ్డి, కామారెడ్డిలో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, గంప గోవర్ధన్, పెద్దపల్లి, కరీంనగర్‌కు మంత్రి ఈటెల రాజేందర్, జగిత్యాలకు ఎంపీ కవిత, వరంగల్‌కు ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు, నల్లా రాజేశ్వర్‌రెడ్డిలు వ్యవహరిస్తారని తెలిపారు. సీఎం సభ విజయవంతం కోసం ఎమ్మెల్యే, ఎంపీ, ఎమెల్సీ, జడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సమావేశంలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ అక్బర్‌హుస్సేన్, ఎంపీపీ వాసాల రమేష్, కార్పొరేటర్ వై సునీల్‌రావు, బండారి వేణు, నాయకులు ఎడ్ల అశోక్, చీటి రామారవు, తిరుపతినాయక్ తదితరులు పాల్గొన్నారు.

పంద్రాగస్టు డెడ్ లైన్...

● బాధితులను ఆదుకోకపోతే నేరెళ్లను ముట్టడిస్తాం
● ఇసుక బినామీలంతా కేసీఆర్ బంధువులే..
● టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి

సిరిసిల్ల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): పంద్రాగస్టులోగా బాధిత కుటుంబాలను ఆదుకోకపోతే అన్ని పక్షాలతో కలిసి నేరెళ్ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఈ ప్రాంతంలో ఇసుక క్వారీ కాంట్రాక్ట్‌ను ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆయన బంధువులకే ఇచ్చారని ఆరోపించారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేరెళ్ల వద్ద ఇసుక లారీలు ఢీకొని మృతి చెందిన వారి కుటుంబాలను, పోలీసుల చర్యలకు దెబ్బల పాలై బెయిల్ నుంచి విడుదలై వేములవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను, వారి కుటుంబసభ్యులను రేవంత్‌రెడ్డితో పాటు టీడీపీ బృందం పరామర్శించింది.

ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ నేరెళ్ల సంఘటనను పట్టించుకోలేదంటే ప్రభుత్వానికి, ఇక్కడ ఎన్నికైన శాసనసభ్యుడు కేటీఆర్‌కు మనసు లేదన్న సంగతి తెలంగాణ సమాజానికి అర్థమైందన్నారు. ఇసుక బినామీలంతా కేసీఆర్ బంధువులేనని అన్నారు. కేసీఆర్ బంధువులు రాజేందర్‌రావు, ప్రవీణ్‌రావు, రంగారావు, సంతోష్‌రావులకే కాంట్రాక్టర్‌లు ఇచ్చారని ఆరోపించారు. 'సంతోష్‌రావు కొదురుపాకకు చెందినవాడని, కేసీఆర్ నీడన ఉంటూ కొన్ని వందల కోట్లు సంపాదించుకుంటున్నాడని, సీఎం కేసీఆర్ తన కుటుంబ సభ్యులకు క్వారీలు ఇచ్చాడని' తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఎంపీ బాల్కసుమన్ ఆధారాలు ఉంటే బయటపెట్టు అంటున్నాడని.. గోల్డ్ మినరల్ అనే కంపెనీలో సంతోష్‌రావు, ప్రవీణ్‌రావు, శ్రీనివాస్‌రావు డైరెక్టర్లుగా ఉన్నారని అధికారికంగా ఆరోపణలు చేస్తున్నానని ప్రకటించారు. రాజేందర్‌రావు, రంగారావు కంపెనీలకు కాంట్రాక్ట్ ఇచ్చారని మైనింగ్ కార్పొరేషన్ ద్వారా ఇసుక ఎత్తే కాంట్రాక్ట్ ముసుగులో వందల కోట్లు కొల్లగొట్టడానికి ముఖ్యమంత్రి కాంట్రాక్ట్‌లు ఇచ్చారని.. అధికారికంగా ఆరోపణలు చేస్తున్నానని అన్నారు. గతంలో తప్పుడు ఆరోపణలు చేస్తే కేసులో పెట్టి బొక్కలో వేస్తామని ముఖ్యమంత్రి పదే పదే అన్నారని, ఈ రోజు అధికారికంగా ఆరోపణలు చేస్తున్నానని తన ఆరోపణలు తప్పు అయితే కేసు పెట్టి బొక్కలో వేయమని సవాల్ చేశారు. కేసీఆర్‌కు 48 గంటల సమయం ఇస్తున్నానని తన ఆరోపణలు తప్పు అయితే కేసు పెట్టి జైలులో పెట్టాలని అన్నారు. లేదంటే ఇసుక దోపిడీలో కేసీఆర్ బంధువులు, సడ్డకులు, కావాల్సిన వారు కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నట్లేనని భావించాల్సి వస్తుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి

ప్రభుత్వం.. లారీలను కాలిస్తే ఊరుకుంటామా అని అంటోందని.. ఆ మాటలు అన్న వారిని చెప్పు తీసుకొని కొట్టాలని అన్నారు. చెప్పుకు నూనే రాసి వీపు వాసే విధంగా వాయించాలని ప్రజలకు సూచించారు.. 'ఓరి సన్నాసి.. ప్రాణం లేని లారీని తగలబెడితే ఊరుకోక 8 మంది బిడ్డలను సంసారానికి పనికి రాకుండా కొడతారా' అని మండిపడ్డారు. మనుషులను చంపిన లారీ యజమానులను, కాంట్రాక్టర్‌లపై కేసులు పెట్టి బట్టలు ఊడతీసి కొట్టాల్సింది పోయి అమాయకులను కిడ్నీలు పాడయ్యేలా కొట్టడం నీకు ధర్మమా అని ప్రశ్నించారు. ప్రాణంలేని ఇసుక లారీలకు ఉన్న విలువ ఆడబిడ్డల భర్తలకు లేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఉద్యమ సమయంలో.. 'ఆనాడు ఆనా కొడుకు లేడు.. ఈనాడు ఉద్యమంలో ఈనా కొడుకులు లేరని' అంటున్నాడని.. కానీ ఓట్లు వేసిన ప్రజలు సచ్చిపోతే నీ కొడుకు ఎందుకు పలకరించడానికి రాలేదని ప్రశ్నించారు. ఆనా కొడుకు ఇక్కడికి రావాల్సిన బాధ్యత లేదా అని ధ్వజమెత్తారు. ఎక్కడి నుంచో వస్తే గుండెల్లో పెట్టుకొని మూడుసార్లు గెలిపించారని మంత్రిగా నీ కొడుకు కులుకుతున్నాడంటే ఈ పేదలు వేసిన ఓట్లేనని అన్నారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్‌లో హీరోయిన్‌కు జ్వరం వచ్చిన ఉరికి ఉరికి పరామర్శిస్తావ్ కదా పేదోళ్ల భర్తలు చనిపోతే కేటీఆర్ పలకరించే పాపానా పోలేదని విమర్శించారు. దళితులను కొట్టిన ఎస్పీ, అధికారులను సస్పెండ్ చేయాలని అక్రమంగా పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఇసుక వల్ల వెయ్యి కోట్ల ఆదాయం వస్తుందంటున్న కేసీఆర్ చనిపోయిన కుటుంబాలకు రూ. 10 లక్షలు, దెబ్బలు తిన్న వారికి రూ. 5 లక్షలు చెల్లించాలని, వెయ్యి కోట్ల ఆదాయంలో కోటి రూపాయలు లెక్క కాదన్నారు. ఎవరూ పట్టించుకోరని.. ఆందోళన చెందవద్దని పేద బిడ్డలకు అండగా ఉంటామని తెలిపారు. ఆగస్టు 15లోగా పేదలను కేటీఆర్ పరామర్శించి అక్రమ కేసులు ఎత్తివే యకుంటే ఆ తర్వాత అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని నేరెళ్ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. కేసీఆర్‌కు పరామర్శించే సమయం లేకపోతే 108 వాహనంలో బాధితులను పిలిపించు కొని ప్రగతి పైరవీ భవన్‌లో న్యాయం చేయాలని అన్నారు. బాధితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు, మూడు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, టీడీపీ తెలంగాణ అధ్యక్షుడు, మాజీ మంత్రి ఎల్ రమణ, మాజీ మంత్రి పెద్దిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు, టీడీపీ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు శోభారాణి, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు అన్నమనేని నర్సింగారావు, తదితరులు పాల్గొన్నారు.

మరో పోరాటానికి జనం సిద్ధం కావాలి

● పాలకులకు బాధిత కుటుంబాల ఉసురు తగులుతుంది
● ఎస్పీని సస్పెండ్ చేయాలి
● టీడీపీ నేత మోత్కుపల్లి నర్సింహులు

వేములవాడ : రాక్షస రాజ్యంలో హింసకు వ్యతిరేకంగా పోరాటానికి జనం సిద్ధం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. నేరెళ్ల బాధితులను రేవంత్‌రెడ్డి తదితరులతో కలిసి శుక్రవారం వేములవాడలో పరామర్శించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ కంటతడి పెట్టారు. నేరెళ్ల ఘటనపై సీఎం కేసీఆర్ ఐదు నిమిషాలు మనిషిగా ఆలోచించాలన్నారు. ఇసుక మాఫియా చేతుల్లో తెలంగాణ కోసం పోరాడిన దళిత, బలహీన వర్గాల ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బు ముఖ్యమా పేద ప్రజల ప్రాణాలు ముఖ్యమా అన్నది ప్రభుత్వం నిర్ణయించుకోవాలని, ఈ రాక్షస హింసకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇసుక లారీల కింద పడి ఇప్పటికి 22 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రాణాలు పోయాయన్న బాధలో ఉన్న వారిని పోలీసులు ఇంత దారుణంగా చిత్రహింసలకు గురిచేసిన సంఘటనను తన 30 ఏళ్ల ప్రజాజీవితంలో ఎన్నడూ చూడలేదని, రాక్షసుడైన ఎస్పీని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాల ఉసురు కేసీఆర్ కుటుంబానికి తప్పకుండా తగులుతుందన్నారు. అధికార మదంతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని, నిజాం కాలంలోనూ ఇంతటి దుస్థితి లేదన్నారు. ఆగస్టు 15లోగా బాధిత కుటుంబాలకు రూ. 10 లక్షల పరిహారం, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని, సీఎం స్వయంగా బాధితులను పరామర్శించాలన్నారు. లేకుంటే అన్ని పార్టీలతో కలిసి సిరిసిల్ల గడ్డపై ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు. సమావేశంలో టీటీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, విజరమణారావు తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మోత్కుపల్లి నర్సింహులు

జిల్లా ఎస్పీపై ఫిర్యాదు

● చిత్రహింసలకు గురిచేసి, కులం పేరిట దూషించారు

● డీఎస్పీని ఆశ్రయించిన నేరెళ్ల బాధితుడి తండ్రి



ఫిర్యాదు అందజేస్తున్న కోల దేవయ్య

వేములవాడ/ తంగళ్లపల్లి : తన కుమారుడిని, మరికొందరిని చిత్రహింసలకు గురిచేసి, కులం పేరిట దూషించిన జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటి, సీసీఎస్ ఎస్ఐ రవీందర్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం నేరెళ్లకు చెందిన కోల దేవయ్య వేములవాడ డీఎస్పీ అవధాని చంద్రశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. జూలై 4వ తేదీన మఫ్టీలో వచ్చిన పోలీసులు తన కుమారుడు కోల హరీష్‌తో పాటు మరికొందరిని తిడుతూ, కొడుతూ తీసుకు వెళ్లారని, వీరి ఆచూకీ కోసం జూలై 6న జిల్లా ఎస్పీని తాము కలవగా, బూతులు తిట్టి, కులం పేరిట దూషించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. 8వ తేదీన కోర్టు వద్ద తమవారిని కలువనీయలేదని, 10వ తేదీన జైలులో ములాఖత్‌లో కలవగా, జిల్లా ఎస్పీతో పాటు సీసీఎస్ ఎస్ఐ రవీందర్‌తో పాటు మొత్తం 18 మంది పోలీసులు చిత్రహింసలకు గురిచేసి కులం పేరిట దూషించినట్లు తెలిపారని పేర్కొన్నారు. తన కుమారుడు హరీష్‌తో పాటు బానయ్య, ఈశ్వర్, బాలరాజు, గోపాల్, మహేశ్‌లను దూషించి, చిత్రహింసలకు గురిచేసిన ఎస్పీ, సీసీఎస్ ఎస్ఐతో పాటు తప్పుడు మెడికల్ సర్టిఫికేట్లు ఇచ్చిన వైద్యాధికారిపై చర్య తీసుకోవాలని కోల దేవయ్య ఫిర్యాదులో కోరారు. దీనిపై డీఎస్పీ చంద్రశేఖర్‌ను వివరణ కోరగా, ఫిర్యాదులోని అంశాలపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. కాగా, జిల్లా ఎస్పీపై అందిన ఫిర్యాదుపై పోలీసు అధికారులు న్యాయపరమైన సలహా కోసం నిపుణులను సంప్రదించినట్లు సమాచారం. న్యాయ నిపుణుల సలహా మేరకు ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అనంతరం కోల దేవయ్యను సంఘటన జరిగిన తంగళ్లపల్లి పరిధిలో ఫిర్యాదు ఇవ్వాలని డీఎస్పీ సూచించగా... తంగళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐ వెంకటకృష్ణకు దేవయ్య ఫిర్యాదు చేశారు. ఆయన వెంట కరీంనగర్‌కు చెందిన న్యాయవాది బేతి మహేందర్ ఉన్నారు. ఏకంగా జిల్లా ఎస్పీపైనే ఫిర్యాదు రావడం పోలీసు యంత్రాంగాన్ని కలవరపాటుకు గురిచేసింది.

కరెంటు షాక్ పెట్టి, బూటు కాళ్లతో తన్నారు..

● రేవంత్‌రెడ్డి ముందు ఘొల్లుమన్న బాధితులు

వేములవాడ : 'కరెంటు షాకు పెట్టారు.. వేడి వేడి నీళ్లు ఒంటిపై పోశారు.. ఇంజక్షన్లు ఇచ్చారు.. మందు నీళ్లు తాగిస్తూ బూటు కాళ్లతో తన్నారు.. ఒకరు కాదు ఇద్దరు కాదు దాదాపు 18 మంది పోలీసులు వరుసగా చిత్రహింసలకు గురి చేశారు. జిల్లా ఎస్పీ కూడా బూటు కాలితో తన్నారు..' అని టీటీడీపీ నేతల ఎదుట నేరెళ్ల బాధితులు గోడు వెళ్లబోసుకున్నారు. నేరెళ్ల ఘటనలో జైలుకు వెళ్లి బెయిలుపై తిరిగి వచ్చి వేములవాడలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆరుగురు బాధితులను టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, టీటీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ, మాజీ మంత్రులు మోత్కుపల్లి నర్సింహులు, ఇనుగాల పెద్దిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు తదితరులు శుక్రవారం పరామర్శించారు. వారు పోలీసులు తమను పెట్టిన హింసను వివరించారు. కాళ్లా వేళ్లా పడ్డా కనికరించకుండా కొట్టారని, లేచి కూర్చోవడానికి, నడవడానికి కూడా సాధ్యం కావడం లేదని రోదించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ చిత్రహింసలకు గురిచేసిన పోలీసులను సస్పెండ్ చేసేవరకు, బాధితులకు న్యాయం జరిగేవరకు అండగా ఉంటామని అన్నారు.

సమస్యలున్న గురుకులాల్లో పిల్లలను ఉంచలేము

● కోఆర్డినేటర్‌కు విన్నవించిన తల్లిదండ్రులు

ఇల్లంతకుంట : సమస్యలు ఉన్న గురుకుల పాఠశాలల్లో తమ పిల్లలను ఉంచలేమని తల్లిదండ్రులు శుక్రవారం రీజినల్ కోఆర్డీనేటర్ అనంతలక్ష్మికి వివరించారు. మండలకేంద్రంలోని అద్దె భవనంలో బాలకల గురుకుల పాఠశాలను ఈవిద్యా సంవత్సరంలో ఏర్పాటు చేశారు. అరకొర వసతుల మధ్య 150 మంది విద్యార్థిణులు కాలం వెల్లదీస్తున్నారు. శుక్రవారం తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా తమ పిల్లలను హస్టల్ నుంచి తీసుకపోతామని తల్లిదండ్రులు పేర్కొన్నారు. దీనితో కోఆర్డినేటర్ వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం అన్ని వసుతులు కల్పిస్తామని పేర్కొంటోందని ఇక్కడ కనీస అవసరాలు తీర్చుకోవడానికి వసతులు లేవన్నారు. పిల్లలను వ్యాయామ ఉపాధ్యాయురాలు బెదిరిస్తోందని పేర్కొన్నారు. వసతులు లేని ప్రదేశంలో అమ్మయిలు ఎలా ఉంటారని కొత్త భవనంలోకి మార్చాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు వేములవాడలో ఉన్నప్పుడు కొంత మెరుగ్గా ఉండేదని ఇప్పుడు కనీసం పడుకోవడానికి స్థలం కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి పరిష్కరిస్తామని.. ఆందోళన చెందవద్దని కోఆర్డినేటర్ తల్లిదండ్రులకు సూచించింది..

నిర్వాసితులు తక్షణమే ఇళ్లు ఖాళీ చేయాలి

బోయినపల్లి : బోయినపల్లి మండలం కొదురుపాక ఎక్స్‌రోడ్డుపై గల నిర్వాసితులు వెంటనే ఇళ్లను ఖాళీ చేయాలని సిరిసిల్ల ఆర్డీవో పాండురంగ అన్నారు. ఫోర్‌లైన్ బ్రిడ్జిపై వాహనాల రాకపోకలు త్వరలో ప్రారంభం అవుతాయని మిగులు పనుల పూర్తికి ఇళ్లు అడ్డుగా ఉన్నాయన్నారు. వెంటనే నిర్వాసితులు తక్షణమే ఇళ్లు ఖాళీ చేయాలన్నారు. లేని పక్షంలో ఇళ్లను తామే కూల్చివేయిస్తామన్నారు. ఆర్డీవో వెంట ఆర్అండ్‌బీ డీఈ సురేశ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

నేరెళ్ల ఘటనపై టీడీపీ నేతల స్పందన

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేరెళ్ల వద్ద ఇసుక లారీలు ఢీకొని మృతి చెందిన కుటుంబాలను, పోలీసుల చర్యలకు దెబ్బలపాలై బెయిల్ నుంచి విడుదలై వేములవాడలో ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న బాధితులను, వారి కుటుంబ సభ్యులను రేవంత్‌రెడ్డితో పాటు టీడీపీ బృందం, రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రమణ, మాజీ మంత్రులు మోత్కు పల్లి నర్సింహులు, పెద్దిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు, నరేందర్‌రెడ్డి, టీడీపీ మహిళా అధ్యక్షు రాలు శోభారాణి తదితరులు శుక్రవారం పరామ ర్శించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం తీరు, పోలీసుల దుశ్చర్యపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా వారి మాటలు..

కేసీఆర్ ధృతరాష్ట్రుడిగా ప్రవర్తిస్తున్నారు...

- మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు

తెలంగాణ కోసం ఆత్మ బలిదానాలు చేసిన దళితుల, బలహీనవర్గాల ప్రాణాలు పోతున్నాయని కేసీఆర్ కళ్లున్న ధృతరాష్ట్రుడిలాగా ప్రవర్తిస్తున్నారని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు విమర్శించారు. నేరెళ్లలో ఐదుగురు చనిపోయినా ప్రమాదాలను నివారించడానికి చర్యలు చేపట్టలేదని కనీసం వారిని పరామర్శించడానికి కూడా రాలేదని అన్నారు. పేద ప్రజల ప్రాణాల కంటే ఇసుక ఆదాయమే ముఖ్యమైందా అని అన్నారు. మళ్లీ గడీల పాలన కొనసాగుతోందని.. ఇసుకలారీని దగ్ధం చేశాడని 8 మందిపై వేడి నీళ్లు పోస్తూ హింసలకు గురి చేశారని అన్నారు. బాధితులు ఏమైనా డెకాయిట్లా వారి మీద ఎందుకు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ప్రశ్నించారు. కేసీఆర్‌కు మానవత్వం ఉంటే బాధితులను పరామర్శించాలని ఎస్పీని సస్పెండ్ చేయాలని అన్నారు. కేసీఆర్ వెంటనే ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, కేటీఆర్ రాజీనామా చేయాలని అన్నారు. రాజకీయ పార్టీలన్నీ ఏకం కావాల్సిన సమయం అసన్నమైందని అన్నారు. బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని అన్నారు. ఆగస్టు15 లోగా సమస్య పరిష్కారం కాకపోతే నేరెళ్లలో లక్ష మందితో బహిరంగ సభ పెడతామని అన్నారు. పౌడర్‌లు రాసుకొని టీవీల ముందు మాట్లాడితే ప్రభుత్వం నడుస్తుందని అనుకోవద్దని అన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం...

- మాజీ మంత్రి ఎల్ రమణ

ఓవర్‌స్పీడ్, ఇసుక ఓవర్‌లోడ్ వల్లనే అమాయకుల ప్రాణాలు పోతున్నాయని కేసీఆర్ ఇసుక అక్రమ రవాణా వల్లనే ఐదుగురు ప్రాణాలను కోల్పోయారని బాధిత కుటుంబాలకు టీడీపీ అండగా నిలుస్తుందని మాజీ మంత్రి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ రమణ అన్నారు. ఎమ్మెల్యేలుగా మంత్రులుగా పని చేశామని తమ నియోజకవర్గాల్లో ఎవరూ చనిపోయినా ఏ బాధలో ఉన్నా మానవత్వంతో కలిసి వారిని ఓదార్చడం వారికి సాయాన్ని అందించడం చేసేవాళ్లమని అన్నారు. ఉద్యమ సాధకుడు అని కేసీఆర్‌తో పాటు ఆయన తనయుడు కేటీఆర్‌ను మూడు సార్లు గెలిపిస్తే కనీసం పరామర్శించడానికి కూడా రాలేదని అన్నారు. కేటీఆర్ మానవత్వం ఉంటే ముందుగా నియోజకవర్గానికి వచ్చి బాధితులకు క్షమాపణ చెప్పి ఓదార్పునివ్వాలని అన్నారు. బాధితుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఒకరికి ఉద్యోగం ఇచ్చిన తరువాతే అడుగు పెట్టాలని అన్నారు. కేటీఆర్‌కు నైతిక విలువలు లేవని ఎన్నికల్లో ఉపయోగపడే అనుయాయులు సంతోష్‌రావు లాంటి వారికి ఇసుక దోపిడీని కట్టబెట్టారని అన్నారు. తక్షణమే అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఔటర్ రింగ్ రోడ్డులో దుర్ఘటనపై కేటీఆర్ పెద్దమనసులో స్పందించారని.. నీ చెల్లెలు హెల్మెట్‌లు ఇవ్వాలని చెప్తుంటే ముందు నీ నియోజకవర్గంలో పుస్తెలు తెగుతున్నాయని మండిపడ్డారు. మానవత్వం లేని కేసీఆర్ ఇక్కడి బాధితులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.



విలేకరులతో మాట్లాడుతున్న మోత్కుపల్లి నర్సింహులు



నేరెళ్ల బాధితులను పరామర్శిస్తున్న టీడీపీ నాయకులు

ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి..

- మాజీ మంత్రి పెద్దిరెడ్డి

మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ నలుగురు మధ్యన పేద బడుగు బలహీన వర్గాలతో చెలగాటమాడుతున్నారని ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని మాజీ మంత్రి పెద్దిరెడ్డి అన్నారు. గడీలపాలన రాచరికపు పాలన గతంలో చేసేవారని.. ఇప్పుడు కేసీఆర్ పాలనలో ప్రత్యక్షంగా ప్రజలు అనుభవిస్తున్నారని విమర్శించారు. వేలాది కోట్ల రూపాయల ఇసుక దందాలు జరుగుతున్నాయని, ఏ ధైర్యంతో పోలీసులు అమాయకులను చిత్రహింసలకు గురి చేశారని ఆగ్రహించారు.

బడుగు బలహీన వర్గాలతో చెలగాటమాడుతున్నారు....

- మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు

కేసీఆర్ పేద బడుగు బలహీనవర్గాలతో చెలగాట మాడుతున్నారని అహంకార ధోరణితో ప్రవర్తిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. నేరెళ్ల బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇసుక రవాణాపై శ్వేత ప్రతం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కరీంనగర్ నుంచే కేసీఆర్ పరిపాలనకు అంతం

- టీడీపీ మహిళా రాష్ట్రఅధ్యక్షురాలు శోభారాణి

తెలంగాణ ఉద్యమానికి, కేసీఆర్ పరిపాలనకు పునాదిగా కరీంనగర్ నిలిచిందని.. అంతం కూడా ఇక్కడే ప్రారంభమవుతుందని టీడీపీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు శోభారాణి విమర్శించారు. తెలంగాణ కోసం అనేక ఉద్యమాలకు దొరలకు, భూస్వాములకు వ్యతిరేకంగా తరిమిన గడ్డ ఇది అని అన్నారు. తెలంగాణ పేరు చెప్పి మళ్లీ గడీల పాలన సృష్టిస్తున్నారని అన్నారు. ఆత్మగౌరవ తెలంగాణ అంటే బడుగు బలహీనవర్గాలు పేదలపై దాడుల చేయడమేనా అని ప్రశ్నించారు. కేటీఆర్, నేరెళ్ల బాధితులకు క్షమాపణ చెప్పాలని, వారికి ఆర్థిక సహాయాన్ని అందించాలని కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

ఇంత దుర్మార్గమా.?

● నువ్వు ఎస్పీవా.. బానిసవా..?

● తక్షణమే ఎస్పీని సస్పెండ్ చేసి కాంట్రాక్టర్లను జైలుకు పంపాలి

● టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి

● నేరెళ్ల బాధితులకు పరామర్శ


వేములవాడ : తమవారు చనిపోయారన్న ఆవేదనతో ఎదురుతిరిగిన వారిని పోలీసులు పైశాచికంగా కరెంటు షాక్ ఇచ్చి చిత్రహింసలకు గురిచేశారని, ఇందుకు బాధ్యులైన జిల్లా ఎస్పీతో పాటు సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలని టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. వేములవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేరెళ్ల ఘటన బాధితులను టీటీడీపీ అధ్యక్షుడు ఎల్. రమణ, మాజీ మంత్రులు మోత్కుపల్లి నర్సింహులు, ఇనుగాల పెద్దిరెడ్డి, విజయరమణారావు తదితరులతో కలిసి పరామర్శించారు. అనంతరం రేవంత్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తీరుపై, ముఖ్యమంత్రి కేసీఆర్ వైఖరిపై నిప్పులు చెరిగారు. మనుషుల పట్ల పోలీసులు ఇంత దుర్మార్గంగా ప్రవర్తిస్తారా అని ప్రశ్నించారు. ఇంత దుర్మార్గమైన ప్రభుత్వాలు ఉంటాయని విన్నాం కానీ ఎప్పుడూ చూడలేదని, దళితుల దెబ్బలు తిన్న కుటుంబాల పరిస్థితి ఎలా ఉందో అందరూ అర్థం చేసుకోవాలని అన్నారు. నేరెళ్ల ఘటనపై ప్రభుత్వం ఇంకా దబాయించి, బుకాయించే ప్రయత్నం చేస్తోందని, దళితులు అని బోర్డులు ఉన్నాయా ప్రశ్నిస్తున్నారని, అయితే దళితులా బీసీలా అన్నది ప్రధానం కాదని, ఈ ఘటనను మానవత్వపు కోణంలో చూడాలని అన్నారు. సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు కంటతడి పెట్టే పరిస్థితి వచ్చిందంటే నేరెళ్లలో జరిగిన పైశాచిక దాడి ఎలాంటిదో అర్థం చేసుకోవాలని, ఇసుక మాఫియా ద్వారా కోట్ల రూపాయలు సంపాదించేందుకు ఇసుక లారీలతో తొక్కించి చంపితే బాధిత కుటుంబాల వారు ఆవేదనతో ఎదురు తిరిగితే చిత్రహింసలకు గురిచేశారన్నారు. నాడు నిజాం కాలంలో రజాకార్లు తొండలు ఎక్కించి కొట్టేవారని చదువుకున్నామని, నేడు కేసీఆర్ పాలనలో పోలీసులు ఎంత పైశాచికంగా చిత్రహింసలకు గురిచేసి, వేడినీళ్లు, కరెంటు షాక్, ఇంజక్షన్లు ఇచ్చి ఒళ్లు మొద్దు బారిపోయేటట్లు చేసి కొడుతున్నారని, స్వయంగా ఎస్పీ బూటు కాళ్లతో తన్ని కట్టెలిరిగిగెటట్టు కొట్టిండని బాధితులు కంట తడి పెట్టుకుంట చెబుతుంటే బాధగా ఉందన్నారు.



మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి

శాడిస్టులు కూడా ఇలా చేయరని అన్నారు. "నువ్వు బానిసవా.. ఒక ఎస్పీవా..?' కేసీఆర్ కుటుంబం చెబితే మానవత్వపు విలువలు కాలరాసి ఇంత దుర్మార్గంగా చిత్రహింసలకు గురిచేస్తావా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం, ఎస్సీ కమిషన్ ఎందుకు ఈ ఘటనపై ఉపేక్షిస్తుందో అర్థం కావడం లేదని, దీనిపై తక్షణమే రిపోర్టు ఇచ్చి ఎస్పీని సస్పెండ్ చేసి కాంట్రాక్టర్లను జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఇసుక లారీల కింద పదిమంది వరకు చనిపోయారని, ఇప్పటి వరకు వీటిపై పెట్టిన కేసులు ఏమయ్యాయో, కాంట్రాక్టర్ల కథ ఏందో ప్రభుత్వం సంపూర్ణ సమాచారం తెప్పించుకోవాలన్నారు 108 వాహనాలలో పైరవీ (ప్రగతి) భవన్‌కు బాధితులను పిలిపించుకుని చూడాలని, ఆపై గతంలో మాట్లాడిన మాటకు కట్టుబడి ఉంటారా.? లేక ఎస్పీని సస్పెండ్ చేసి బాధితులకు రూ.10లక్షల పరిహారం ఇచ్చి కార్పొరేట్ వైద్యం అందించి బతకడానికి జీవనాధారం చూపిస్తారా అని ప్రశ్నించారు. ఎస్పీ నుంచి కానిస్టేబుల్ వరకు అందరినీ బాధితుల ముందు పరేడ్ చేయించాలని కోరారు. ఈ ఘటనను ఇంతటితో వదిలిపెట్టమని, ఆగస్టు 15వ తేదీలోగా తగిన చర్యలు తీసుకోకపోతే సిరిసిల్లను దిగ్బంధిస్తామని, అన్ని సంఘాలను కూడగట్టి ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా సిరిసిల్లలోనే సభ పెట్టి పోరాడుతామని హెచ్చరించారు.

దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు..
కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall





'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!

ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు

పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగు బంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిని వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!!

=======

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయిట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా కానీ గూడులో లేను
తుదిలో ఉన్నా కానీ ఆదిలో లేను
రుచిలో ఉన్నా కానీ శుచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. హాఆరం ▸ ....
2. ధుమరం ▸ ....
3. చాతిమం ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ▸ ....
2. FODO ▸ ....
3. RPEO ▸ ....

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



సిగరెట్ లైటర్‌ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

జవాబులు

చెప్పగలరా? : కూతురు
జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి
జంబ్లింగ్ వర్డ్స్ :
1.SIDE
2.FOOD
3.ROPE

చుక్కలు కలపండి





సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,5.15,8.00,10.45
PVR ఇన్‌ఆర్బిట్ మాల్ - మాదాపూర్ 10.15,1.05,7.35,10.40
PVR బంజారాహిల్స్ -1.00,4.05,7.35
PVR సెంట్రల్ ఎ/సి - పంజాగుట్ట 10.05,1.15,7.45,10.40
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.25,1.30,4.30,7.40,10.45

Cinemas AMEERPET అమీర్‌పేట్ 1.30,7.40,10.30
Cinemas SHAMEERPET శామీర్‌పేట్ 1.40,7.40
Cinépolis KUKATPALLY 1.30,7.15,10.45
Cinépolis సినీపోలీస్ ఎ/సి - మల్కాజ్‌గిరి 10.30,1.20,7.40,11.00
Cinépolis సినీపోలీస్ ఎ/సి - అత్తాపూర్ 11.10,1.20,5.15,7.40,10.45
TIVOLI SECUNDERABAD 10.50,1.50,7.45,10.30
Cine Planet 10.40,1.20,4.25,7.25,10.15

మీరాజ్ సినీమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.10,1.20,7.20,10.50
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.45,1.30,4.30,7.25,10.25
T ఎ/సి - 2.00,6.00,9.00
INOX జివికె మాల్ - బంజారాహిల్స్ 1.35,4.30,7.25,10.40
INOX 1.20,4.20,7.20,10.20

ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 10.50,1.35,7.35,10.30
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30
ASIAN RADHIKA రాధికా ఎ/సి - కాప్రా 1.35,4.35,7.30,10.20
ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX BVK L.B.NAGAR - 11.00,4.30,7.15,10.15

Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ASIAN SHAH SHAHENSHAH షా - చింతల్ - 2.15,6.15
ASIAN 11.00,1.25,7.40,10.00
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.50,1.50,7.30,10.20
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
SSV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
గెల్యాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజిపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
